కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రిక
కార్యాలయం నందు పని చేయుటకు
డిటిపి ఆపరేటర్ కావలెను.
సెల్: 9393949345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి: 34 సంచిక : 66 విశాఖపట్నం, 17 డిశంబరు 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## తల్లికి ఉత్తమ చికిత్స అందించకనే దివ్యాంగుల జననం

● కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత సహాయ మంత్రి ఏ.రామస్వామి ● 2015 మంది దివ్యాంగులకు రూ. కోటి 62 లక్షల విలువైన ఉపకరణాలు ● 192 మందికి బ్యాటరీ మోటరైజెడ్ ట్రై సైకిళ్ళు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** శిశువు గర్భంలో ఉన్నప్పుడు తల్లికి సరియైన చికిత్స అందకపోవడం వల్లనే దివ్యాంగులు జన్మించడం జరుగుతుందని కేంద్ర సామాజిక న్యాయం సాధికారత సహాయ మంత్రి నారాయణస్వామి తెలిపారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు ఉపకరణాలు అందించే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఇల్లాలు గర్భంతో ఉన్నప్పుడు భర్త, ఆమె తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆశ, ఏఎన్ఎం, ప్రభుత్వ డాక్టర్ల పర్యవేక్షణలో ఆసుపత్రిలో ప్రసవం జరిపించాలన్నారు.అనకాపల్లిలో దివ్యాంగుల సేవా కార్యక్రమం ఏర్పాటు చేసి వారికి చేయూతగా నిలవడం అభినందనీయమన్నారు. నిబద్ధత గల అధికారులు, ప్రజా ప్రతినిధుల వల్లనే సంక్షేమం జరుగుతుందన్నారు. దివ్యాంగులలో ఐక్యూ, ప్రతిభ ఎక్కువగా ఉంటుందన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని, వాటి పట్ల ప్రజలందరూ అవగాహన కలిగించుకోవాలన్నారు. బధిరులకు పూర్తి స్వస్థత చేకూరేందుకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఆపరేషన్ చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగాలలో దివ్యాంగులకు 3 నుంచి 5 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ మంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందు చూపుతో సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టినందువల్లనే వారి సహకారంతో ఇంతటి బృహత్ కార్యక్రమం సాధ్యమైందన్నారు.

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మాట్లాడుతూ ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి అభ్యర్థన మేరకు భారత ప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఏడిఐపి స్కీం క్రింద జిల్లాలో దివ్యాంగుల గుర్తింపు శిబిరం నిర్వహణకు కృత్రిమ అవయవాలు తయారీ కేంద్రం అలిమ్ కో హైదరాబాద్ వారు జిల్లాలో గత సెప్టెంబర్ నెలలో నాలుగు గుర్తింపు శిబిరాలను నిర్వహించారు అన్నారు. దాని ప్రకారం 1343 మంది లబ్ధిదారులను గుర్తించి 2015 సహాయ ఉపకరణాలు అవసరమని నిర్ధారించారని చెప్పారు. వీరిలో 192 మందికి బ్యాటరీతో నడిచే మోటర్ ట్రై సైకిళ్ళను, 130 ట్రై సైకిల్స్ 265 చక్రాల కుర్చీలు 28 సిపి చైర్ 55 వాకింగ్ స్టిక్స్ 608 వినికిడి మిషన్లు మొదలైనవి అవసరమని గుర్తించారన్నారు. వీటిలో కొన్నింటిని ఈ కార్యక్రమంలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలు

(మిగతా 2లో)

## ఈస్ట్ కోస్ట్ రైల్వేకు రెండు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈస్ట్ కోస్ట్ రైల్వే రెండు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులను పొందింది, అనగా, ఇతర జోనల్ రైల్వేలతో సంయుక్తంగా వాణిజ్య మరియు భద్రతా విభాగాల రంగంలో సమర్థతా షీల్డులు. ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ మనోజ్ శర్మతో పాటు ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ వి.ఆర్ లెనిన్ కమర్షియల్ ఎఫిషియెన్సీ షీల్డ్‌ను అందుకున్నారు. ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ అలోక్ బోహ్రాతో కలిసి రైల్వే, కమ్యూనికేషన్ మంత్రి అశ్విని వైష్ణవ్ చేతుల మీదుగా ఎఫిషియెన్సీ షీల్డ్‌ను అందుకున్నారు. ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 68వ జాతీయ రైల్వే అవార్డుల కార్యక్రమంలో ఇది కాకుండా, ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ ఖుర్దా రోడ్ డివిజన్‌కు చెందిన రంధి మనోజ్ బాబు సరకు రవాణాలో ఆదాయాన్ని పెంచడంలో మరియు కొత్త వస్తువుల రవాణా కోసం కొత్త వాటాదారులను ఆకర్షించడంలో చేసిన సేవకు అంకితభావంతో గౌరవ రైల్వే మంత్రి నుండి "అతి విశిష్ట రైల్ సేవా పురస్కారం" అందుకున్నారు.

68వ రైల్వే వీక్ సెంట్రల్ ఫంక్షన్ - అతి విశిష్ట రైల్ సేవా పురస్కార్-2023లో రైల్వే ఉద్యోగులలో ఉత్తమ విధానాలను ప్రోత్సహించినందుకు గాను ఉత్తమ పనితీరు కనబరిచిన రైల్వే సిబ్బందికి కేంద్ర రైల్వే, కమ్యూనికేషన్స్ & ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ అవార్డు / షీల్డ్‌లను ప్రదానం చేశారు. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో నిర్వహించారు. తమ రంగాలలో అత్యుత్తమ పనితీరు కోసం జోనల్ రైల్వేలు పిఎస్‌యులకు షీల్డ్‌లు అందించబడ్డాయి. మొత్తంగా, దేశవ్యాప్తంగా ఉన్న వివిధ జోనల్ రైల్వేలు, ప్రొడక్షన్ యూనిట్లు & రైల్వే పిఎస్‌యుల నుండి 100 మంది రైల్వే ఉద్యోగులు 21 సమర్థతా షీల్డ్‌లతో పాటు వారి

(మిగతా 2లో)

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 21 వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లాలో పర్యటించే అవకాశముందని, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయటంలో అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు.

(మిగతా 2లో)




## జనసేనతో పొత్తుపై బీజేపీ మూడ్ ఛేంజ్ - తేల్చేసిన పురందేశ్వరి



ఏపీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. తెలంగాణ ఎన్నికల్లో ఎన్డీఏ భాగస్వాములుగా బీజేపీ, జనసేన కలిసి పోటీ చేసాయి. ఏపీలో జనసేన - టీడీపీ పొత్తులో ఉన్నాయి. ఏపీలో బీజేపీ ఈ రెండు పార్టీలతో కలుస్తుందా లేదా అనేది స్పష్టత లేదు. ఈ సమయంలోనే తెలంగాణలో జనసేనతో లోక్‌సభ ఎన్నికల్లో పొత్తు ఉండదని బీజేపీ ప్రకటించింది. జనసేన ఇప్పటికీ ఎన్డీఏలోనే ఉంది. కానీ, బీజేపీ నిర్ణయంలో మార్పు కనిపిస్తోంది. తాజాగా పొత్తుపై పురందేశ్వరి స్పందించారు.

**కొత్త లెక్కలు :** ఏపీలో ఎన్నికలకు పార్టీలు సిద్ధం అవుతున్నాయి. ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న జనసేనతో బీజేపీ తీరులో మార్పు కనిపిస్తోంది. తెలంగాణలో బీజేపీకి మద్దతు వెనుక వ్యూహం ఉందని పవన్ చెప్పుకొచ్చారు. ఏపీలో టీడీపీ, జనసేనతో కలిసి రావాలని బీజేపీకి పవన్ ప్రతిపాదించారు. తెలంగాణలో ప్రధానితో కలిసి పవన్ ఎన్నికల సభల్లో పాల్గొన్నారు. కానీ, ఫలితాలు రివర్స్ అయ్యాయి. ఇప్పుడు లోక్ సభ ఎన్నికల్లో జనసేనతో తమకు పొత్తు ఉండదని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రకటించారు. ఇటు పవన్ కల్యాణ్ ఏపీలో టీడీపీతో పొత్తు, అధికారం గురించి మాత్రమే పదే పదే ప్రస్తావిస్తున్నారు. ఎక్కడా బీజేపీ గురించి మాట్లాడటం లేదు. దీంతో, ఈ రెండు పార్టీల మధ్య ఏం జరుగుతోందనే చర్చ మొదలైంది.

**పొత్తు కొనసాగేనా :** ఏపీలో ఎన్నికల సమయంలో జగన్‌ను ఎదుర్కోవాలంటే బీజేపీ సహకారం అవసరమని పవన్, చంద్రబాబు భావిస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికే పవన్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నెల 21న బీజేపీ నేతలు ఢిల్లీలో కీలక సమావేశం ఏర్పాటు చేసారు. ఆ సమావేశంలో ఏపీలో రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణ పైన నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. ఈ సమయంలోనే జనసేనతో తమ పొత్తు ఉందని బిజెపి ఎపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. తమతో తెగదెంపులు చేసుకుంటున్నట్లు జనసేన ఎక్కడా చెప్పలేదన్నారు. బిజెపి కేంద్ర నాయకత్వమే పొత్తులపై నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంపైన

(మిగతా 2లో)

## వినియోగదారులకు మరింత అవగాహన కల్పించాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వినియోగదారుల దినోత్సవ వేడుకలతో జిల్లాలోని వినియోగదారులకు మరింత అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ ఆకాంక్షించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవ నిర్వహణపై వినియోగదారుల హక్కుల కమిటీతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేడుకలతో గత ఏడాది కంటే వినియోగదారులకు మరింత అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ - కామర్స్ మరియు డిజిటల్ వర్తకం శకంలో వినియోగ దారుల రక్షణ అనే నినాదాన్ని వినియోగదారుల వద్దకు తీసుకువెళ్లాలని తెలిపారు. స్వచ్ఛంద వినియోగదారుల సంస్థల సహకారంతో ఈ నెల 18 నుండి 24వ తేదీ వరకు డివిజనల్, మండల స్థాయిలో వారోత్సవాలను నిర్వహించాలని అన్నారు. అలాగే ఇంగ్లీష్, తెలుగు మీడియంలలో ఉన్నత పాఠశాల, కళాశాల విద్యార్థులతో వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహు మతితో పాటు సర్టిఫికేట్లను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ ఏడాది ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్విజ్ కాంపిటేషన్‌ను కూడా నిర్వహించడం జరుగుతుందని, ఒక్కో రెవిన్యూ డివిజన్ నుండి ప్రథమ బహుమతి గెలుపొందిన విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో ప్రచారం నిర్వహించేందుకు వినియోగదారుల స్వచ్ఛంద సంస్థలకు బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందని, అదేవిధంగా ఈ-కామర్స్ పై కరపత్రాలను పంపిణీ చేయడం ద్వారా మరింత అవగాహన కలుగుతుందని కమిటీ సభ్యులు జాయింట్ కలెక్టరుకు వివరించగా, తగిన చర్యలు చేపట్టాలని డి.ఎస్.ఓను ఆదేశించారు. ఇందులో తూనికలు- కొలతలు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్, ఎల్.పి.జి డీలర్స్, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి, ఉద్యానవన, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు భాగస్వాములు కావాలన్నారు.

ఈ సమావేశంలో

(మిగతా 2లో)

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
పరమ గురువుల దివ్యాశీస్సులతో



కంచి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి వారు
బ్రహ్మర్షి శ్రీశ్రీశ్రీ 1011 బర్వానీ దాదాజీ
మాస్టర్ సి.వి.వి. గారు
మాస్టర్ ఇ.కె.గారు
మాస్టర్ ఎమ్.ఆర్.ఎల్.రావు గారు

బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మగారి ఆధ్వర్యంలో
శ్రీ కందాళ వేంకట సత్య శ్యామ్,
శ్రీమతి అరుణ గాయత్రి దంపతుల సంకల్పంతో
శ్రీరామ కోటి లేఖన యజ్ఞం మరియు కోటి హనుమాన్ చాలీసా పారాయణ
పూర్తయిన శుభసందర్భాన "హనుమత్ హోమం, శ్రీ సీతారామ కళ్యాణం"
కార్యక్రమానికి స్వాగతం
తేది : 15-12-2023 నుండి 17-12-2023 వరకు
హనుమత్ హోమం మరియు శ్రీ సీతారామ కళ్యాణం
కశింకోట గురువుగారు శ్రీ రేజేటి శ్రీరామాచార్యులు గారి ఆధ్వర్యంలో నిర్వహింపబడును
మీరంతా తప్పకుండా వచ్చి, ఈ శుభకార్యక్రమంలో పాల్గొని మీ గోత్ర, నామాలతో హనుమత్ పూజ చేయించుకొని,
మీ స్వహస్తాలతో హోమగుండంలో సమిధలు సమర్పించుకొనవచ్చును.
తద్వారా శ్రీ సీతారామాంజనేయుల అనుగ్రహం పొందాలని ఆశిస్తున్నాము.
వేదిక : భద్రం కమ్యూనిటీ హాల్, సెక్టార్-6, యమ్.వి.పి.కోలని, విశాఖపట్టణం.
కార్యక్రమ వివరాలు
15-12-2023 ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు. (తదుపరి దేవతా ప్రసాదం - భోజనం)
15-12-2023 సా॥ 3 గంటల నుండి సా॥ 7 గంటల వరకు. (తదుపరి దేవతా ప్రసాదం - రాత్రి ఫలహారం)
16-12-2023 ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు. (తదుపరి దేవతా ప్రసాదం - భోజనం)
16-12-2023 సా॥ 3 గంటల నుండి సా॥ 7 గంటల వరకు. (తదుపరి దేవతా ప్రసాదం - రాత్రి ఫలహారం)
17-12-2023 ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు
పూర్ణాహుతి మరియు శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహింపబడును. (తదుపరి దేవతా ప్రసాదం - భోజనం)
వివరములకు :
శ్రీమతి అరుణ గాయత్రి : 9160885953
శ్రీ డి.శ్రీనివాస్ : 81432 03157
శ్రీ వి. వి. ఆదినారాయణ మూర్తి : 95055 99930
శ్రీ సూరంపూడి వీరభద్ర రావు : 93939 49345
శ్రీ మారుతి : 99081 79090
శ్రీమతి కొడుకుల కృష్ణవేణి : 99125 60166

(మొదటి పేజీ తరువాయిలు)

## తల్లికి ఉత్తమ చికిత్స అందించకనే దివ్యాంగుల జననం

అనుసరిస్తూ ఎంపీ సత్యవతి దివ్యాంగ ఉపకరణాలను అందించడం అభినందనీయమన్నారు. రాష్ట్రస్థాయిలో దివ్యాంగులకు జాబ్ మేళాను ఏర్పాటు చేస్తామని చెప్పారు. పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి.వి.సత్యవతి మాట్లాడుతూ ఇటువంటి మానవీయ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు అధికారులు జిల్లా యంత్రాంగం సహకరించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి రావడం మన అదృష్టంగా భావించాలన్నారు. నిత్యం జిల్లాలో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ అందరికీ సహాయ సహకారాలు అందించే జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి వారి వల్లనే ఈ కార్యక్రమం విజయవంతమైందన్నారు. వచ్చే నెలలో దివ్యాంగులకు ఉపకరణాలను గుర్తించే మరో శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పారిశ్రామికవేత్తలు కూడా దీనికి సహకారం అందించాలని కోరారు. బధిరులైన చిన్నారి బాలికలు పాటకు అనుగుణంగా చేసిన నృత్యం అందరినీ ఆశ్చర్యపరిచింది.ఈ కార్యక్రమంలో విశాఖ నగర మేయర్ హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ రాజ్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు పెట్ల ఉమా శంకర్ గణేష్, ఏ అదీప్ రాజ్, ఆర్డిఓ ఏ.చిన్నికృష్ణ, డిఆర్డిఎ పిడి శచీదేవి, ఏపీడి డైజీ, దివ్యాంగ శాఖ ఏడి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్ కోస్ట్ రైల్వేకు రెండు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డులు

అత్యుత్తమ సేవలకు అవార్డును అందుకున్నారు.

రైల్వేలు, బొగ్గు & గనుల శాఖ సహాయ మంత్రి రావుసాహెబ్ పాటిల్ దాన్వే మరియు రైల్వేలు & జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోష్‌బీ రైల్వే బోర్డు చైర్మన్ & సీఈఓ మరియు సభ్యులు, అన్ని జోనల్ రైల్వేల జనరల్ మేనేజర్‌లు మరియు రైల్వే మరియు రైల్వే యొక్క పిఎస్‌యుల ఉత్పత్తి యూనిట్ల అధిపతులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

శనివారం క్యాంపు కార్యాలయం నుండి జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి 21వ తేదీన ఉదయం 11.00 గంటలకు చింతపల్లి చేరుకొని ఆశ్రమ స్కూల్ లో విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేస్తారని అనంతరం డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎటువంటి లోటుపాటులు తలెత్తకుండా అధికారులందరూ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. హెలిపాడ్, బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఇఇని ఆదేశించారు. రవాణాకు ఆటంకం లేకుండా రాదారిలో కూడా పోలీస్ వారి సూచనల మేరకు బారికేడింగ్, వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రహదారికి ఇరువైపులా తుప్పలను తొలగించాలని, బ్లీచింగ్ జల్లి సభా వేదిక పరిసరాలు పరిశుభ్రం చేయాలని పంచాయతి అధికారిని ఆదేశించారు. సభాస్థలిలో ఎగుడు దిగుడులు లేకుండా మైదానాన్ని తీర్చిదిద్దాలని గిరిజన సంక్షేమ శాఖ ఇంజినీరింగ్ అధికారులను, పాఠశాల సుందరీకరణను విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటి వరకు నాలుగు లక్షల ఎకరాలకు అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయటం జరిగిందని, మరో 500 మందికి హక్కు పత్రాలు ముఖ్యమంత్రి చేతులమీదుగా అందించటానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సుమారు పది వేల మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి నీటి కొరత లేకుండా నీటి సరఫరా చేయాలని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి సంబంధించి ఉన్నత స్థాయి అధికారులను నోడల్ అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసి శివశ్రీనివాసు, ఐటిడిఎ పిఒ వి. అభిషేక్, ఎఎస్పి ప్రతాప్ శివ కిషోర్, డిఆర్డిఎ పిడి మురళి, గిరిజన సంక్షేమ శాఖ, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేనతో పొత్తుపై బీజేపీ మూడ్ ఛేంజ్ - తేల్చేసిన పురందేశ్వరి

విమర్శలు కొనసాగించారు.

**బీజేపీ నిర్ణయం ఏంటి :** తెలంగాణలో బీసీ సీఎం ఎస్సీ వర్గీకరణ ద్వారా సీట్లు - ఓట్లు పెరిగాయని బీజేపీ విశ్లేషిస్తోంది. ఈ సమయంలోనే ఏపీలో పార్టీ బలోపేతం దిశగానే ఎన్నికల నిర్ణయాలు ఉండాలని పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, 2014 తరహాలోనే బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తాయనే ప్రచారం సాగుతోంది. టీడీపీలో కొందరు సీనియర్లు బీజేపీతో పొత్తును వ్యతి రేకిస్తున్నారు. పవన్ ఎక్కడా బీజేపీ గురించి ప్రస్తావన చేయకుండా టీడీపీతో మాత్రమే సంబంధాలు బలపడాలంటూ చేస్తున్న ప్రసంగాల పైన బీజేపీ నేతలు ఆరా తీస్తున్నారు. దీంతో ఈ మొత్తం పొత్తుల వ్యవహారం పైన ఈ నెల 21న జరిగే బీజేపీ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

**వినియోగదారులకు మరింత అవగాహన కల్పించాలి**

జిల్లా పౌర సరఫరాల అధికారి జి. సూర్యప్రకాశ రావు, వివిధ వినియోగదారుల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌరి పరమేశ్వరుల సారె ఊరేగింపు



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మున్సిపాలిటీకి చెందిన కొత్తపాలెం గ్రామంలో గౌరీ పరమేశ్వరుల ఉత్సవం సందర్భంగా శనివారం సారె ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటి నుండి రకరకాల పిండి వంటలు తయారుచేసి ఊరంతా ఊరేగించిన అనంతరం అమ్మవారికి పసుపు, కుంకుమ, రవిక, చీరతో పాటు సారె సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆడారి వెంకటరెడ్డి నాయుడు, ఆడారి భాస్కర్, కౌన్సిలర్ రాపేటి సంతోష్, ఆడారి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

**పంచాంగం**

ఆదివారం 17-12-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత ఋతువు
మార్గశిర మాసం

తిథి : శు. పంచమి రా. 08.52
నక్షత్రం : శ్రవణం ఉ. 08.05
వర్జ్యం : ఉ. 11.05 ల 01.20

## స్టీమ్ కోర్సును పూర్తి చేసుకున్న 31మంది విద్యార్థులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైజాగపటం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ యొక్క మహిళా విభాగం మరియు గీతం విశ్వవిద్యాలయం కలిసి 10 వారాల వ్యవధిలో ఎంటర్ప్రెన్యూర్షిప్ అండ్ మేనేజ్మెంట్ (స్టీమ్) కోర్సులో స్టూడెంట్ ట్రైనింగ్‌ను నిర్వహించడానికి సహకరించాయి.

8 నుండి 12 తరగతులు మరియు 5 వేర్వేరు పాఠశాలల నుండి 31 మంది విద్యార్థులు స్టీమ్ కోర్సుకు హాజరయ్యారు. ఈ కోర్సు విద్యార్థులకు వ్యవస్థాపకతపై ప్రాథమిక అవగాహనను పెంపొందించడానికి సహాయపడుతుంది.

10 వారాల కోర్సులో విద్యార్థులు వినూత్న వ్యాపార ఆలోచనలు మరియు వాటి నమూనాలను రూపొందించడానికి చర్చించారు. తరగతిలో పాల్గొనడం అనేది పాఠశాల పిల్లల ప్రత్యేక దృక్కోణం నుండి నిజ జీవిత సమస్యలకు ఆసక్తికరమైన ఆలోచనలు, పరిష్కారాలను అందించడంలో సహాయపడుతుంది.

16 డిసెంబర్ 2023న వి సి సి ఐ హాల్లో స్టూడెంట్ ట్రైనింగ్ ఇన్ ఎంటర్ప్రెన్యూర్షిప్ అండ్ మేనేజ్మెంట్ (స్టీమ్) కోర్స్ ప్రదానోత్సవ వేడుక జరిగింది. దీనికి గీతం చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ క్రిష్ నన్నెగడ్డ, డీన్ ప్రొఫెసర్ బాల్కుమార్ మార్తీ హాజరయ్యారు. వెంచర్ డెవలప్మెంట్ సెల్, గీతం, వి సి సి ఐ మహిళా విభాగం, అధ్యక్షురాలు, జీజా వల్లాజ్, ఇతర వి సి సి ఐ సభ్యులు, వి డి సి, గీతం, కోచ్లు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు, విద్యార్థులు తమ కోర్సు మెంటార్ ప్రొఫెసర్ బాల్కుమార్ మార్తీ నుంచి సర్టిఫికెట్లు అందుకున్నారు.

## లోకేష్‌కు బ్రహ్మరథం పట్టిన అనకాపల్లి ప్రజలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర కార్యక్రమానికి ప్రజలు, తెలుగుదేశం శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. తెలుగుదేశం జెండాలతో ఏమైంది పట్టణమంతా పసుపు మాయమైంది.

నారా లోకేష్ పాదయాత్రలో మహిళలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. బైపాస్ రోడ్డు జంక్షన్ నుండి అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్, నెహ్రూ చౌక్, ఎన్టీఆర్ స్టేడియం, పెరుగు బజార్ మీదుగా గవరపాలెం పురవీధుల్లో గుండా సాగింది. జనం లోకేష్‌కు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టారు. లోకేష్ వెంట తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే ఎలా గోవింద్ సత్యనారాయణ, జనసేన అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్ పర్చూరు భాస్కర్ రావు ఉన్నారు. పాదయాత్ర అగ్రభాగాన ఎమ్మెల్యేలు పెతకం శెట్టి గణబాబు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, పైలా ప్రసాదరావు తెలుగుదేశం ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. బైపాస్ రోడ్డు జంక్షన్ చెరకు గడలతో, ఉమ్మలాడ జంక్షన్ వద్ద బెల్లంతో, భారీ గజమాలతో క్రేన్ సహాయంతో లోకేష్‌కు తెలుగుదేశం శ్రేణులు స్వాగతం పలికారు.


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

Compli

# విశాఖ సమాచారమ్

ఆదివారం 17-12-2023


## అంతఃకరణ శుద్ధి

హృదయం, మనస్సాక్షి, అంతఃకరణ - ఈ పదాలను మనం చిన్నప్పటి నుండి వాడుతున్నాం.

ఈ మూడూ ఒకటే.

మనిషివేనా, "నీకు హృదయం లేదా?" అంటాం. "నీకు మనస్సాక్షి లేదా ఈ పని ఎలా చేశావు?" అంటాం. "ఏ పని చేసినా అంతఃకరణ శుద్ధితో చెయ్యాలి" అని అంటాం.

వివిధ సందర్భాల్లో ఒకొక్క పదం వాడతాం. కాని అర్థం, తత్త్వం ఒక్కటే.

మన హృదయాన్ని బట్టే, మన మనస్సాక్షిని బట్టే, మన అంతఃకరణ శుద్ధిని బట్టే, మనిషి జీవితం యొక్క నాణ్యత ఆధారపడి ఉంటుంది.

సమాజం నాణ్యత కూడా దానిపైనే ఆధారపడి ఉంటుంది. మనిషి మనుగడే దాని మీద ఆధారపడి ఉంటుంది.

దాని ప్రస్తుత స్థితి ఎలా ఉందో మనందరిలో ఎలా ఉందో అందరికీ తెలుసు.

ఇంతటి ముఖ్యమైనదాన్ని మనం ఎలాగో నిర్లక్ష్యం చేస్తూ వచ్చేసాం. దీనికి చికిత్స ఏమిటి? సరిదిద్దుకోవడం ఎలా? ఏమైనా మార్గం ఉందా? అదృష్టవశాత్తు ఉంది.

హృదయాన్ని శుద్ధి చేసుకోవడం ద్వారా అంతఃకరణ శుద్ధి చేసుకోవడం ద్వారా.

ఈ అంతఃకరణ అంటే ఏమిటి? దాన్ని శుద్ధి చేయడం ఎలా?

మానవ వ్యవస్థలో మూడు శరీరాలున్నాయి.

స్థూల శరీరం, సూక్ష్మ శరీరం, కారణ శరీరం.

స్థూల శరీరం అంటే కనిపించే శరీరం

సూక్ష్మ శరీరం అంటే మనసు, బుద్ధి, అహంకారము, చిత్తము ఇలా అనేకం ఉన్నాయి కాని, ప్రధానమైనవి ఈ నాలుగు. ఈ నాలుగింటిని కలిపి అంతఃకరణ లేక హృదయము అని అంటారు. వీటిని శుద్ధి చేయడమే అంతఃకరణ శుద్ధి అంటే.

కారణ శరీరం అంటే ఆత్మ, ఏ తత్త్వం లేకపోతే మిగిలిన రెండు శరీరాల నీ అస్తిత్వమే ఉండదో దాన్ని కారణ శరీరం అంటారు. అదే ఆత్మ.

మనిషి మారడమూ అంటే స్థూల శరీరం మారడం కాదు, దాన్ని పెద్దగా మార్చలేము. అలాగే కారణ శరీరమైన ఆత్మను మార్చలేము, ఎందుకంటే అది మార్పులేనిది, నాశనం లేనిది, కాబట్టి. కాబట్టి మనిషి మారడమూ అంటే సూక్ష్మశరీరాలు లేక అంతఃకరణ మారడం అన్నమాట.

అయితే ఈ మనసు, బుద్ధి అహం, చిత్తం - ఈ నాలుగూ కూడా కనిపించని శక్తులు మనలో ఉన్నవి.

ఈ నాలుగింటిని చుట్టూనే మనుషుల జీవితాలు అల్లుకొని ఉంటాయి.

ఈ కనిపించని వస్తువులను ఏ విధంగా మార్చడం?

కనిపించని వస్తువైన మనసు ద్వారానే మళ్ళీ.

మనసుతో చేసేదే ధ్యానం.

ప్రతి రోజూ వ్యాయామం చేసినట్లుగానే ధ్యానం కూడా నిత్యం చేసినట్లయితే వీటి శుద్ధి సాధ్యపడుతుంది.

ఏ విధంగా...

వ్యాయామం చేయడం ద్వారా స్థూల శరీరంలోని అవయవాలన్నిటికీ ఏ విధంగా ఆరోగ్యం చేకూరుతుందో, అదే విధంగా ధ్యానం చేయడం వల్ల, ముఖ్యంగా ధ్యానం ప్రతి నిత్యమూ చేయడం వల్ల ఈ సూక్ష్మశరీరాల శుద్ధి జరుగుతూ ఉంటుంది. శుద్ధి జరుగుతూన్న కొద్దీ మనలో సమూలమైన మార్పులు కలుగుతూండటం గమనించవచ్చు.

కనుక ప్రయత్నించి చూడండి, మీ జీవితంలో పరివర్తనను సాధించండి.

అయితే ఎంత కాలం పడుతుంది?

అది మీ తపనను బట్టి, మీ కృషిని బట్టి, మీ ఉత్సాహాన్ని బట్టి, మీ అంకితభావాన్ని బట్టి ఉంటుంది.


దక్షిణ మధ్య రైల్వే

సవరణ నెం. ఈ-06-బిజెడ్ఎ-2023 తేది: 14-12-2023 PUB/1353

డిఆర్ఎం/పనులు/బిజెడ్ఎ/31/2023 తేది. 07-12-2023 నెంబరు గల ఈ-టెండరు నోటీసు ద్వారా పిలువబడిన టెండరు నెం. ఈ-24-నార్త్-బిజెడ్ఎ-2023 రద్దు చేయబడినది. దయచేసి గమనించండి.

వ.నెం.01., గతంలో ఉన్నది :- (రిఫర్: ఏసీఎస్-2 ఆఫ్ ఐఆర్ఎస్ జిసిసి-2022 తేది : 13-12-2022) ఒరిజినల్ స్కాన్ గ్యారంటీని అధీకృత అధికారి వారికి టెండరులో చూపబడిన విధంగా బిడ్ దాఖలుకు 5 పనిదినముల ముందుగా స్వయంగా అందించవలెను. ఇప్పుడు చదువవలెను : - (రిఫర్: ఏసీఎస్-5 ఆఫ్ ఐఆర్ఎస్ జిసిసి-2022 తేది : 20-10-2023) ఒరిజినల్ బ్యాంక్ గ్యారంటీని టెండరు డాక్యుమెంట్‌లో నిర్దేశించబడిన అధీకృత అధికారి వారికి బిడ్‌దాఖలు చేయు తేదీనాడు ముగింపు సమయమునకు ముందుగా వ్యక్తిగతంగా అందించవలెను.

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు) విజయవాడ

బహిరంగ ఈ-టెండరు నోటీస్ నెం. డిఆర్ఎం/పనులు/బిజెడ్ఎ/32/2023 తేది. 14.12.2023 PUB/1354

భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పని కొరకు ఆయా పనులకు ఎదురుగా సూచించిన తేదీలలో గం. 15-00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

వ.నెం.:- 1, టెండరు నెం.:- ఈ-54-ఈస్ట్-బిజెడ్ఎ-2023, పని వివరణ:- పని పేరు:- ఎడిఇఎన్/బిఎల్‌డిఎస్/ బిజెడ్ఎ పరిధిలో ఎస్ఎస్ఇ/ డబ్ల్యు/డబ్ల్యుం/బిజెడ్ఎ పరిధిలో ఎస్ఎస్ఇ/ఎస్‌టిపిఎం మరియు ఎస్ఎస్ఇ / డబ్ల్యు/ ఆర్‌వైపి సెక్షన్లలో మూడు సంవత్సరముల కాలం పాటు ఓవర్ హెడ్ ట్యాంకులు మరియు గ్రౌండ్ లెవెల్ ట్యాంకులు ( సంవత్సరంలో రెండు మార్లు) శుభ్రపరచుట. పూర్తి చేయు కాలం: 36 (ముప్పై ఆరు) నెలలు, టెండరు విలువ: రూ. 2491487/-, ధరావత్తు.:- రూ. 49800/-, మూసివేయు తేది : 02/01/2024

వ.నెం.:- 2, టెండరు నెం.:- ఈ-55-ఈస్ట్-బిజెడ్ఎ -2023, పని వివరణ:- పని పేరు:- ఎస్‌డబ్ల్యు-I: రాయనపాడు- డబ్ల్యుడబ్ల్యుఎస్ కోలనీ/ ఆర్‌వైపీ యందు క్వార్టర్ల వద్ద పాత వాటర్ పైపులైనుకు మరమ్మత్తులు ఎస్‌డబ్ల్యు-II: విజయవాడ- ఆర్ఈ & లోకో కోలనీలలో మరియు సర్వీసు భవనములలో కొత్త డిఐ మెయిన్ పైప్‌లైన్ (డొమెస్టిక్ & ఆర్‌సిసి పైప్‌లైన్‌కు మరమ్మత్తులు. పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు, టెండరు విలువ: రూ. 11281445/-, ధరావత్తు.:- రూ. 206400/-, మూసివేయు తేది : 02/01/2024

వ.నెం.:- 3, టెండరు నెం.:- ఈ-24-బ్రిడ్జ్-బిజెడ్ఎ -2023, పని వివరణ:- పని పేరు:- ఎస్‌డబ్ల్యు-I: బిజెడ్ఎ డివిజన్: బిజెడ్ఎ- విఎస్‌కెపి సెక్షన్: సీనియర్ డిఇఎన్/బిఆర్.లైన్స్/బిజెడ్ఎ పరిధిలో 2023-24 సంవత్సరమునకు చేయవలసిన ఎడిఇఎన్/బిఆర్/నార్త్/బిజెడ్ఎ యందు ఎస్ఎస్ఈ/బిఆర్/I/ఆర్‌జెవై సెక్షన్‌లో వంతెనలకు రంగులు వేయుట. ఎస్‌డబ్ల్యు-II: బిజెడ్ఎ డివిజన్: బిజెడ్ఎ- సీనియర్ డిఇఎన్/బిఆర్.లైన్స్/బిజెడ్ఎ పరిధిలో 2023-24 సంవత్సరమునకు చేయవలసిన ఎడిఇఎన్/బిఆర్/నార్త్/ బిజెడ్ఎ యందు ఎస్ఎస్ఈ/బిఆర్/II/ఆర్‌జెవై సెక్షన్‌లో వంతెనలకు రంగులు వేయుట. పూర్తి చేయు కాలం: 10 (పది) నెలలు, టెండరు విలువ: రూ. 44361447/- , ధరావత్తు.:- రూ. 371800/-, మూసివేయు తేది : 05/01/2024

వ.నెం.:- 4, టెండరు నెం.:- ఈ-25-బ్రిడ్జ్-బిజెడ్ఎ -2023, పని వివరణ:- పని పేరు:- ఎస్‌డబ్ల్యు-I: బిజెడ్ఎ డివిజన్ : బిడిఆర్- ఓజిఎల్ సెక్షన్ : బిజెడ్ఎ డివిజన్ : బిజెడ్ఎ- విఎస్‌కెపి సెక్షన్: సీనియర్ డిఇఎన్/బిఆర్.లైన్స్/ బిజెడ్ఎ పరిధిలో 2023-24 సంవత్సరమునకు చేయవలసిన ఎడిఇఎన్/బిఆర్/సౌత్/ బిజెడ్ఎ యందు ఎస్ఎస్ఈ/బిఆర్/బిటిటిఆర్ సెక్షన్‌లో వంతెనలకు రంగులు వేయుట. ఎస్‌డబ్ల్యు-II: బిజెడ్ఎ డివిజన్ : బిజెడ్ఎ-ఓజిఎల్ సెక్షన్ : సీనియర్ డిఇఎన్/బిఆర్.లైన్స్/బిజెడ్ఎ పరిధిలో 2023-24 సంవత్సరమునకు చేయవలసిన ఎడిఇఎన్/బిఆర్/సౌత్/బిజెడ్ఎ యందు ఎస్ఎస్ఈ/బిఆర్/I/బిజెడ్ఎ సెక్షన్‌లో వంతెనలకు రంగులు వేయుట. పూర్తి చేయు కాలం: 10 (పది) నెలలు, టెండరు విలువ: రూ. 9118770/- , ధరావత్తు.:- రూ. 182400/-, మూసివేయు తేది : 05/01/2024

వ.నెం.:- 5, టెండరు నెం.:- ఈ-27-సౌత్-బిజెడ్ఎ -2023, పని వివరణ:- పని పేరు:- ఎస్‌డబ్ల్యు-I: బిడిఆర్-బిజెడ్ఎ సెక్షన్ : టిటిఆర్ఆర్- ఆరు సెట్లు. ------ సీనియర్ డిఇఎన్/సౌత్/బిజెడ్ఎ పరిధిలో గూడూరు- చిరగంజ్యాం స్టేషన్ల నడుమ ఐఎంపీ.ఎస్ఈజే-19 సెట్లు మరియు జెజె-76 నెంబర్లు వివిధ లొకేషన్లలో చేయుట ఎస్‌డబ్ల్యు-II: బిడిఆర్-బిజెడ్ఎ సెక్షన్: టిటిఆర్(టిఎస్ఆర్)- 46 సెట్లు. సీనియర్ డిఇఎన్/సౌత్/బిజెడ్ఎ పరిధిలో గూడూరు- చిరగంజ్యాం స్టేషన్ల నడుమ వివిధ లొకేషన్లలో టిటిఆర్(టిఎస్ఆర్)- 46 సెట్లు చేయుట. పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు, టెండరు విలువ: రూ. 11143992/- , ధరావత్తు.:- రూ. 205700/-, మూసివేయు తేది : 05/01/2024

ఔత్సాహిక టెండరుదారులు పై టెండరు మూసివేయు తేదీకి ముందు రోజు వరకు ఏవైనా సవరణలు/ మార్పులు చేయబడినవేమో తెలుసుకొనుట కొరకు మా వెబ్‌సైట్ "www.ireps.gov.in" సందర్శించవలసిందిగా సూచించడమైనది

డివిజనల్ రైల్వే మేనేజర్ (పనులు) విజయవాడ.

A1865

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ "http//www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.


## పాఠశాలల్లో విద్యార్థుల భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యతనివ్వాల్సిందే



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో యాజమాన్యాలు విద్యార్థుల భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యతనివ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖాధికారి సునీత అధ్యక్షత వివిధ యాజమాన్యాల పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులకు "జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులకు చేపట్టాల్సిన వివిధ భద్రతా ప్రమాణాలు, సైబర్ సెక్యూరిటీ అంశాలు" పై జిల్లా స్థాయి ఒక రోజు వర్క్‌షాప్‌ను శనివారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల భద్రతా ప్రమాణాలు పాటించేందుకు ఉపాధ్యాయులు, స్కూల్ యాజమాన్యాలు కీలక పాత్ర పోషించాలని అన్నారు. త్రాగే మంచి నీరు మొదలుకొని మరుగు దొడ్లు, పిల్లలపై లైంగిక వేధింపులు, దాడులపై అందే ప్రతి ఫిర్యాదును స్వీకరించి సమయస్ఫూర్తితో వారిలో అభద్రతా భావం నెలకొల్పకుండా చూడాల్సిన గురుతర బాధ్యతలపై ఉదాహరణలతో వివరించారు. అలాగే విద్యార్థులు ప్రయాణించే స్కూల్ బస్ డ్రైవర్లు, కండక్టర్లు, స్పృసిస్తున్నట్టు ఫిర్యాదులొస్తే వాటిని స్వీకరించేందుకు ప్రత్యేక ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేయాలని సూచించారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు సారథ్యంలో రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో సైబర్ సెక్యూరిటీ, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఏర్పాటు, వివిధ ప్రమాణాలుతో కూడిన అగ్నిమాపక నిరోధకాలు ఏర్పాటు, స్కూల్ బస్ డ్రైవర్లు, కండక్టర్లు, వాచ్ మెన్లు, నాన్ టీచింగ్ సిబ్బందికి వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులుకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని అన్నారు.

ఎస్సీఈఆర్టి కో ఆర్డినేటర్ సోమశేఖర్ మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌ల ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సంక్షేమం, భద్రతా ప్రమాణాల్లో భాగంగా వివిధ రకాల అవగాహన సదస్సులు, సమావేశాలు, సమీక్షలు నిర్వహిస్తూ వారిలో భద్రతా భావాన్ని నింపుతున్నట్టు తెలిపారు.

అనంతరం భీమిలి డైట్ కళాశాల సీనియర్ లెక్చరర్ రవి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా బాలల రక్షణ, భద్రతా ప్రమాణాలు పెంపు, సైబర్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రతినిధి నిహారిక తో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సోమవారం నుండి అన్ని అంగన్వాడీ కేంద్రాలను నడపాలి



విజయనగరం: అంగన్వాడీ కార్యకర్తల సమ్మె కారణంగా బాలింతలకు, గర్భిణీలకు, పిల్లలకు అందవలసిన ఆహారం ఎటువంటి ఆటంకం కలగకుండా అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సూచించారు. ఇప్పటికే 80 శాతం వరకు అంగన్వాడీ కేంద్రాలను సచివాలయ సిబ్బంది హ్యాండ్ ఓవర్ చేసుకున్నారని, మిగిలినవి కూడా హ్యాండ్ ఓవర్ చేసుకొని సోమవారం నుండి పూర్తి స్థాయిలో నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ సమ్మె పై మంత్రుల బృందంతో జరిపిన చర్చలు విఫలం అయ్యాయని, అయితే ప్రభుత్వం మరి కొంత సమయం కోరిన నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా అంగన్వాడీ కేంద్రాలను నడపాలని సూచించినట్లు తెలిపారు. సిడిపిఓలు, ఎం.పి.డి.ఓ లు, పంచాయతి రాజ్ అధికారులతో శనివారం కలెక్టర్ వెబ్ కాన్ఫరెన్సు నిర్వహించారు. కేంద్రాల కార్యకర్తలతో సున్నితంగా మాట్లాడి, సి డి పి ఓ లు, సూపర్వైజర్లు సచివాలయ సిబ్బంది సహకారంతో డ్వాక్రా మహిళలు, తల్లుల సహకారాన్ని తీసుకొని సమీప పాఠశాలలలో మధ్యాహ్న భోజనాన్ని వండి అంగన్వాడీ కేంద్రాల్లో వడ్డించాలని తెలిపారు. కొన్ని చోట్ల అంగన్వాడీ కేంద్రం కార్యకర్తలు పోలీస్ ఫిర్యాదులు చేసారని తెలుస్తోందని, అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ కార్యాలయాలని, అక్కడి సొత్తు ప్రభుత్వానికి చెందినదని, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్‌తో మాట్లాడి విషయాన్ని సున్నితంగా నిర్వహించాలని జిల్లా ఎస్.పి తో తానూ మాట్లాడానని, ప్రభుత్వ సిబ్బందితోనే అంగన్వాడీ కేంద్రాలను నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేసారు. ఇప్పటికే 98 శాతం టి హెచ్ ఆర్ పంపిణీ జరిగిందని, మిగిలినది సోమవారం జరగాలని సూచించారు. హాజరు ప్రాతిపదికగా ఇండెంట్ పెట్టుకొని సమీప పాఠశాలలలో వండించి కేంద్రాల్లో వడ్డించాలని తెలిపారు. స్టాక్ రిజిస్టర్లను వేరేగా నిర్వహించాలని, తిరిగి అప్పజేప్పేటప్పుడు స్టాక్‌ను సక్రమంగా అప్పగించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న స్టాక్స్‌ను వీడియో చేసి ఉంచాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 నుండి 12 వరకు కేంద్రాలను తెరిచి ఉంచాలని అన్నారు. వెంటనే ఎం పి డి ఓ లు , సి డి పి ఓ లు సమావేశాలు ఏర్పాటు చేసుకొని సమగ్ర కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకోవాలన్నారు. వెంటనే కేంద్రం వారీగా మాపింగ్ జరగాలని, ప్రతి రోజు స్టాక్‌పై సాయంత్రం నివేదిక నందించాలని సూచించారు. సి డి పి ఓ లు , ఎం పి డి ఓ లు ప్రతి రోజు కేంద్రాలను సందర్శించాలని, సమ్మె విరమించేవరకు జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సి.ఈ.ఓ రాజ్ కుమర్, జీస్.డబ్ల్యు జిల్లా కో ఆర్డినేటర్ నిర్మలా దేవి, డి.ఆర్.డి.ఎ పి.డి కళ్యాణ చక్రవర్తి, మున్సిపల్ కమీషనర్ శ్రీరాములు నాయుడు, డి.ఈ.ఓ లింగేశ్వర రెడ్డి మెప్మ పి.డి సుధాకర్ వారి ఏర్పాట్ల పై కలెక్టర్‌కు వివరించారు.

## అంగన్వాడీలపై ముఖ్యమంత్రి జగన్ ఉక్కుపాదం




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గత నాలుగు రోజులుగా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించమని ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటం చేస్తున్న అంగన్వాడీ లపై కక్షగట్టి ఉక్కుపాదం మోపడం జగన్ నిరంకుశ పెట్టుబడిదారి, పెత్తందారుల విధానాలకు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వం పై ఘాటుగా విమర్శలు చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీ నిరసన దీక్షా శిబిరానికి హాజరయ్యి సంఘీభావం తెలుపారు. ఈ సందర్భంగా నాగజగదీష్ మాట్లాడుతూ అంగన్వాడీలు చేసిన తప్పేమిటి? తనను మించిన మహిళా పక్షపాతి ఎవరూ లేరంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు దంచి కొట్టిన జగన్ రెడ్డి అంగన్వాడీలపై లాఠీ చార్జీలు, అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేయవలసిన అవసరం ఏమొచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అంగన్వాడి సెంటర్‌లను బద్దలు కొట్టే అధికారం ఎవరిచ్చారని, జగన్ రెడ్డి నడుపుతున్నది ప్రభుత్వమా, లేక ప్రైవేటు సైన్యంతో నడుపుతున్నారా అని ప్రశ్నించారు. నాడు పాదయాత్ర చేసినప్పుడు తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తామని, మాయ మాటలు చెప్పి తీరా అధికారంలోకి రాగానే మాటతప్పిన జగన్ రెడ్డిని అంగన్వాడీలు ప్రశ్నించడం తప్పు ఎలా అవుతుందని నాగ జగదీష్ అన్నారు. నాడు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2014లో 4200 ఉన్న అంగన్వాడీల జీతాలను 10500 లకు పెంచారని, అంటే ఏకంగా 6300 పెంచి వారికి ఆర్థిక చేయూతని అందించారని నాగ జగదీష్ గుర్తుచేశారు. జగన్ రెడ్డి కేవలం 1000 రూపాయలు పెంచి తాను ఏదో ఎక్కువ జీతం పెంచినట్లుగా కల్లబొల్లి కబుర్లు చెప్పి చేతులు దులుపుకున్నారని మండి పడ్డారు. తెలంగాణ అంగన్వాడీల కంటే ఆంధ్రాలో అంగన్వాడీలకు జీతాలు పెంచి తీరుతానని మాయమాటలు చెప్పి ఇప్పుడు దగా చేయడం ఎంతవరకు సబబు అని అన్నారు. తెలంగాణలో అంగన్వాడిల జీతం 13,650 కాగా ఆంధ్రప్రదేశ్‌లో 11,500 ఇస్తున్నారని పొరుగు రాష్ట్రంతో సమానంగా జీతం పెంచకపోగా ఆదాయ పరిమితి అస్త్రంతో అంగన్వాడీలకు సంక్షేమంలో భారీ కోత పెట్టారని నాగ జగదీష్ అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంగన్వాడీల డిమాండ్లకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే సమస్య పరిష్కారానికి, అంగన్వాడీల డిమాండ్ల పరిష్కారానికి, వారి సంక్షేమానికి, పూర్తి చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నామని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాలిమేర నాయుడు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర గోవింద మాల దీక్ష పీఠం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా హాజరైన శారదాపీఠాధిపతి స్వరూపానంద సరస్వతి స్వామి, ఎంవీవీ సత్యనారాయణ




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ అప్పుగర్ ఎంపీ కాలనీ బీచ్ రోడ్డు వద్ద శ్రీ వెంకటేశ్వర గోవింద మాల దీక్ష పీఠం ఆధ్వర్యంలో , ఉత్తరాంధ్ర టూరిస్ట్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన సమారాధన కార్యక్రమానికి ముఖ్యఅతిథి లుగా శారదా పీఠాధిపతి స్వరూపానంద సరస్వతి స్వామితో పాటుగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవి సత్యనారాయణ పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ధనుర్మాసం ప్రారంభోత్సవంలో భక్తులకు అన్న సమారాధన ప్రారంభించడం హర్షణీయమని అని స్వామీజీ కొనియాడారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు మహిళలు నిర్వాహకులు పాల్గొన్నారు.

## భారతదేశంలోనే తొలిసారిగా విశాఖలో దిశా దివ్యాంగుల సురక్ష కార్యక్రమం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కమిషనర్ ఆఫ్ పోలీస్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో దేశంలోనే తొలిసారిగా విశాఖలో దిశ దివ్యాంగుల సురక్ష అనే కార్యక్రమం నిర్వహించారు. బ్లైండ్, డంబ్ అండ్ డెఫ్ దివ్యాంగులకు ఆపదలో రక్షణ కల్పించాలని సత్వర న్యాయం చేయాలని దిశా దివ్యాంగుల సురక్ష ఫోన్ నెంబర్లు 7337324466, 7337434422లకు కాల్ చేసిన తర్వాత దిశ యాప్ ఎలా పనిచేస్తుందో దిశా దివ్యాంగులు సురక్ష అలాగే పని చేస్తుంది మహిళా పోలీస్ బలరాం నగర్ సచివాలయం నెంబర్. 21086147 సచివాలయం మహిళా పోలీస్ సిబ్బంది దివ్యాంగులు ఉన్న ప్రతి ఇంటింటికి వెళ్లి దిశ దివ్యాంగులు సురక్ష కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కొత్తూరు గౌరీపరమేశ్వరులను దర్శించుకున్న రత్నాకర్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలో కొత్తూరు గ్రామంలో నెలకొల్పిన శ్రీ గౌరీ పరమేశ్వరులను వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తూరు గౌరీ పరమేశ్వరుల అనుపు మహోత్సవం శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా రత్నాకర్ గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు దాడి రత్నాకర్‌ను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఇక్కడ భక్తులకు ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని రత్నాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి సత్తిబాబు, మద్దాల వెంకటరావు, మద్దాల శ్రీను, బొడ్డపాటి చినరాజారావు, విల్లూరి రాజశేఖర్, మొల్లి రమణ బాబు, ఇంటి త్రినాథ్, నంబారు రమణ, మేడిశెట్టి నూకరాజు, సత్యనారాయణ, పి.సాగర్, మద్దాల నూకరాజు, సత్యనారాయణ, జగదీష్, కొయిలాడ ప్రేమ్‌కుమార్, ఈశ్వరరావు, మద్దాల త్రినాథ్, నాగేశ్వరరావు, మొల్లి నాగు, నందవరపు కుమార్, బొడ్డపాటి భూపతిరాజులు పాల్గొన్నారు.

# యూరిక్ యాసిడ్ సమస్య ఉంటే శీతాకాలం ఇవి తినొద్దు




ఈ రోజుల్లో శరీరంలో యూరిక్ యాసిడ్ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. యూరిక్ యాసిడ్ అనేది శరీరంలో తయారయ్యే వ్యర్థ పదార్థం. మన శరీరం ప్యూరిన్ అనే పదార్థాన్ని జీవక్రియ చేసినప్పుడు యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. మనం తీసుకునే ఆహార పదార్థాల్లోని 'ప్యూరిన్' అనే రసాయనం విచ్ఛిన్నం అయినప్పుడు యూరిక్ యాసిడ్ ఏర్పడుతుంది. ఇది ఎప్పటికప్పుడు మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. క్రమంగా ఇవి స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోతాయి. రక్తంలో యాసిడ్ పెరిగితే హైపర్యూరిసెమియా అంటారు. సాధారణంగా పురుషులలో 3.4-7.0 mg వరకు యూరిక్ యాసిడ్, మహిళల్లో 2.4- 6.0 mg వరకు యూరిక్ యాసిడ్ ఉంటే ఎటువంటి ప్రమాదం ఉండదు. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరుగితే అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. గౌట్, గుండె సమస్యలు, కిడ్నీ సమస్యలు, కడుపులో మంట, కిడ్నీలో రాళ్లు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, డయాబెటిస్, హైపోథైరాయిడిజం, కొన్ని రకాల క్యాన్సర్, సోరియాసిస్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

చలికాలంలో యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడేవారికి మరింత కష్టంగా ఉంటుంది. గౌట్ కారణంగా వచ్చే నొప్పి, స్టిఫ్‌నెస్ వంటి లక్షణాలు తీవ్రం అవుతాయి. ఈ సీజన్‌లో యూరిక్ యాసిడ్ పేషెంట్స్ వారి డైట్ విషయంలో స్పెషల్ కేర్ తీసుకోవాలి. యూరిక్ యాసిడ్ సమస్యను పెంచే కొన్ని ఆహార పదార్థాలకు దూరంగా ఉంటే ఈ లక్షణాల నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది.

**కూల్ డ్రింక్స్/ తీపి పానీయాలు** : వీటిలో ఫ్రక్టోజ్ ఎక్కవగా ఉంటుంది. ఫ్రక్టోజ్ గౌట్ ప్రమాదాన్ని పెంచుతుంది. చలికాలంలో కూల్ డ్రింక్, చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని పండ్లలోనూ ఫ్రక్టోస్ శాతం ఉన్నా వాటిలో దాని పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది.

**ఈ మాంసం తినొద్దు** : ప్యూరిన్స్ ఎక్కువగా ఉండే గొర్రె, మేక, బీఫ్ వంటివి తీసుకోకూడదు. అలాగే లివర్, కిడ్నీ, ఎముక మూలుగు, పేగులను తినకూడదు. చెపలు వంటివి వారానికి ఒకసారి మాత్రమే తీసుకోవాలి.

**ఆల్కహాల్** : ఆల్కహాల్‌లో ప్యూరిన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. మీకు అల్కహాల్ అలవాటు ఉంటే మానుకోవడం మంచిది. అల్కహాల్ తీసుకుంటే యూరిక్ యాసిడ్ స్థాయిలు కచ్చితంగా పెరుగుతాయి. దానితో పాటు వాటి లక్షణాలు కూడా పెరుగుతాయి.

**ఈ కూరగాయలు తినొద్దు** : ఆస్పరాగస్ పాలకూర, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, చిక్కుళ్లు, వివిధ రకాల బీన్స్, పుట్టగొడుగులలో ప్యూరిన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడేవారు ప్యూరిన్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉంది.

# చిన్న వయస్సులో గుండె సమస్యలకు ఇవే కారణం



శరీరంలో గుండె ఎంతో ముఖ్యమైన భాగం. మన బాడీ అంతటికీ గుండె రక్తాన్ని సరఫరా చేస్తుంది. రక్తం ద్వారా ఆయా శరీర భాగాలకు ఆక్సిజన్ అందించడంలో దీని పాత్ర చాలా కీలకమైంది. గుండెలో చిన్న సమస్య ఉన్నా ప్రాణాంతకం అయ్యే ప్రమాదం ఉంది. కొవిడ్ మహమ్మారి తర్వాత గుండె సమస్యలు మరింత ఎక్కువయ్యాయి. ఇంతకు ముందు వయసు పైబడిన వారు మాత్రమే గుండె జబ్బులు, గుండెపోటుకు గురయ్యేవారు. ఇప్పుడు యువతలోనూ గుండెపోటు మరణాలు కేసులు పెరుగుతున్నాయి. ఇటీవల చాలా మంది సెలబ్రిటీలు హార్ట్‌ఎటాక్, హార్ట్ ఫెయిల్యూర్ కారణంగా మరణించారు. ఒత్తిడి, ఆహార అలవాట్లు, నిద్రలేమి, శారీరక శ్రమ లేకపోవడం, శ్రమ అధికమైనా గుండె సమస్యలకు దారితీస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మనకు ఎంతగానో ఇష్టమైన ఆహారపదార్థాలు, మన హృదయానికి శత్రువని తాజా అధ్యయనంలో తేలింది. మీరు పాస్తా, పేస్ట్రీలు, వైట్ రైస్ తినడానికి ఇష్టపడితే మీ గుండె ధమనులు చిన్న వయస్సులోనే పనిచేయడం మానేస్తాయి. దీనిని మెడికల్ భాషలో ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ అని అంటారు.

**ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ అంటే..**

చిన్న వయసులోనే గుండె సమస్యలు రావడాన్ని ప్రీమెచ్యూర్ హార్ట్ డిసీజ్ అంటారు. ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ ఈ వర్గంలో వస్తుంది, దీనిని CAD అని కూడా పిలుస్తారు. CAD కారణంగా ధమనులలో (అథెరోస్క్లెరోసిస్) ఫలకం ఏర్పడుతుంది. దీని కారణంగా గుండె కండరాలకు రక్త ప్రసరణ తగ్గుతుంది.

**అధ్యయనం ఏమి చెబుతోంది?**

కొన్ని రకాల ధాన్యాలు మన గుండె పై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని, మరి కొన్ని గుండె ఆరోగ్యానికి మేలు చేస్తున్నాయని తేలింది. మన ఆహార అలవాట్లపై ఆ అధ్యయనం నిర్వహించారు. శుద్ధి చేసిన ధాన్యాలు గుండె ధమనులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఈ పరిశోధనలో స్పష్టమైంది. అదే సమయంలో, తృణధాన్యాలు CAD ప్రమాదాన్ని తగ్గిస్తాయని తేలింది. ప్రీమెచ్యూర్ కరోనరీ ఆర్టరీ డిసీజ్ పేషెంట్స్, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు నింపిన ప్రశ్నాపత్రం ఆధారంగా ఇది తేల్చారు. శుద్ధి చేసిన ధాన్యాలు, అధిక మొత్తంలో చక్కెర, నూనె తీసుకుంటే ఆరోగ్యానికి హాని కలుగుతుందని ఇస్ఫాహాన్ యూనివర్శిటీ ఆఫ్ మెడికల్ సైన్స్ పరిశోధకుడు మహ్మద్ అమీన్ ఖాజావి గస్కరీ వివరించారు.

**ఈ ఆహారం మీ గుండెకు శత్రువు**

శుద్ధి చేసిన ధాన్యాలు, శుద్ధి చేసిన పిండి పదార్థాలు, చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలు గుండె ఆరోగ్యానికి మంచిది కాదు. ఈ లిస్ట్‌లో వైట్ రైస్, వైట్ బ్రెడ్, మైదా, పాస్తా, నూడుల్స్, బంగాళాదుంప చిప్స్ ఉన్నాయి. మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవాలంటే స్వీట్స్, బేగెల్స్, కేకులు, వాఫ్ఫల్స్, పేస్ట్రీలకు దూరంగా ఉండాలి. స్మూతీస్, ఫ్లేవర్డ్ యోగర్ట్, స్పోర్ట్స్ డ్రింక్స్ తక్కువగా తీసుకోవాలి.

**ఇవీ ప్రమాదకరమే :**

స్మోకింగ్, హైపర్‌టెన్షన్, అధిక కొలెస్ట్రాల్, డయాబెటిస్ కారణంగానూ PCAD, CAD వచ్చే ప్రమాదం పెరుగుతుంది.

**ఈ ఆహారం మంచిది :**

శుద్ధి చేసిన ఆహార పదార్థాలు తీసుకుంటే చిన్నవయస్సులోనే గుండె జబ్బుల ప్రమాదం పెరుగుతుంది. మీ డైట్‌లో తృణధాన్యాలు చేర్చుకుంటే గుండెను రక్షించుకోవచ్చు. మీ ఆహారంలో బ్రౌన్ రైస్, వోట్స్, బార్లీ, మొక్కజొన్న వంటి ధాన్యాలు చేర్చుకుంటే మంచిది.

# మీ జుట్టు సిల్కీగా మెరిసిపోవాలా



మెరిసే జుట్టు కోసం మీరు మంచి హెయిర్ మాస్క్ కోసం చూస్తున్నారా? అలా అయితే, మీ శోధన ఇక్కడ ముగుస్తుంది. ఈ పోషకమైన హెయిర్ మాస్క్‌కి మీ కిచెన్ ర్యాక్ నుండి 2 పదార్థాలు మాత్రమే అవసరం. ఇది మీకు చాలా సరసమైన ధరలో అందుబాటులో ఉంది. ఎందుకంటే ఇది మీ జుట్టును మెరిసేలా చేస్తుంది. ఈ హెయిర్ మాస్క్‌ని తయారు చేయడానికి మీకు కావలసిన మొదటి పదార్థం ఆకుపచ్చ కాయధాన్యాలు(పెసుళ్ళు), ఇది భారతీయ ఇళ్లలో ప్రధానమైనది. ఇందులో పోషకాలు, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. అరటిపండు మీ జుట్టుకు పోషణకు మరో గొప్ప పదార్థం. ఇది మీ జుట్టుకు అద్భుతాలు చేస్తుంది.

ఈ ఆర్టికల్‌లో మీరు ఇంట్లోనే ఈ అద్భుతమైన మాయి శ్చరైజింగ్ హెయిర్ మాస్క్‌ను ఎలా తయారు చేయాలో మరియు సిద్ధం చేసిన మాస్క్‌ని ఉపయోగించడం వల్ల కలిగే అనేక ప్ర యో జ నా ల ను తెలుసుకుంటారు.

పెసుళ్ళు మరియు బాగా మాగిన అరటిపండు హెయిర్ మాస్క్‌గ్రీన్ లెంటిల్ మరియు పండిన అరటి హెయిర్ మాస్క్ అనేది అద్భుతమైన హెయిర్ మాస్క్, ఇది మహిళలందరికీ మంచి ఫలితాలను ఇస్తుంది. ఎందుకంటే అరటిపండు మరియు పచ్చి శెనగలో ఉండే పోషక లక్షణాలు జుట్టు తంతువులను తేమగా మరియు మృదువుగా చేస్తాయి. ఆకు కూరల్లో ప్రొటీన్లు పుష్కలంగా ఉం టాయి, ఇవి జుట్టుకు బిల్డింగ్ బ్లాక్స్. మరో వైపు, అరటి జుట్టు ఆరోగ్యానికి అమృతం.

హెయిర్ మాస్క్ యొక్క ప్రయోజనాలు గ్రీన్ వెజిటేబుల్స్‌లో అవసరమైన విటమిన్లు, మినరల్స్ మరియు కొవ్వులు ఉంటాయి, ఇవి జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. ఇందులో విటమిన్ సి మరియు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. పండిన అరటిపండ్లు మీ స్కాల్ప్‌కు పోషణను అందిస్తాయి మరియు మీ జుట్టుకు సంపూర్ణ మెరుపును ఇస్తాయి. అలాగే, పొటాషియం మరియు సహజ నూనెలు సమృద్ధిగా ఉంటాయి, ఇది జుట్టును మృదువుగా చేయడానికి మరియు జుట్టు యొక్క సహజ స్థితిస్థాపకతను సంరక్షించడానికి సహాయపడుతుంది. అరటిపండు జుట్టు చిట్లడం మరియు చుండ్రును నివారిస్తుంది.

హెయిర్ మాస్క్ ఎలా తయారు చేయాలి? ఈ హెయిర్ మాస్క్‌ను తయారు చేయడానికి, మీరు పచ్చిమిర్చిని రాత్రంతా నానబెట్టాలి లేదా బాగా ఉడకబెట్టి మెత్తగా పేస్ట్ చేయాలి. ఇప్పుడు బాగా పండిన అరటిపండు తొక్క తీసి గిన్నెలో వేసి మెత్తగా చేయాలి. రెండింటినీ కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఇప్పుడు మీ జుట్టును విడదీసి, మీ తలపై మరియు మీ జుట్టు పొడవునా అప్లై చేయండి. 15-20 నిమిషాలు పొడిగా ఉండనివ్వండి. తర్వాత, మెత్తగా స్క్రబ్ చేసి తేలికపాటి షాంపూతో కడగాలి.

ఈ హెయిర్ మాస్క్‌ని వారానికి రెండు సార్లు అప్లై చేయడం వల్ల మీ జుట్టు రాల డం మరియు మీ జుట్టు సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఈ హెయిర్ మాస్క్ ఏ వయస్సు వారికైనా సరిపోతుంది మరియు పురుషులు కూడా ఉపయో గించవచ్చు. ఈ మాస్క్ సిల్కీ హెయిర్ పొందడానికి మీకు సహాయపడుతుంది.

# తినేటప్పుడు చేసే ఈ తప్పులే బరువు పెరగడానికి కారణం



అధిక బరువు ఇప్పుడు పెద్ద సమస్యగా మారిపోయింది. ఊబకాయం ప్రపంచవ్యాప్తంగా పెను సమస్యగా మారింది. బరువు తగ్గడానికి, ఫ్యామిలీ ప్యాక్ పోగొట్టుకోవడానికి చాలా మంది వ్యాయామాలకు వెళ్తుంటారు.డైట్ పాటిస్తుంటారు. అయితే కొందరు ఎంత డైట్ చేసినా బరువు మాత్రం తగ్గరు.

తినేటప్పుడు చేసే ఈ తప్పుల వల్లే ఎక్కువ మంది బరువు పెరుగుతుంటారు. అసలు ఆ తప్పులు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

తగినంత ప్రోబయోటిక్స్ తీసుకోకపోవడం ఆరోగ్యకరమైన జీర్ణక్రియను మెరుగు పరచు కోవడానికి, ప్రేగుల్లో బ్యాక్టీరియా యొక్క మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి పెరుగు వంటి ప్రోబయోటిక్స్‌ను తగినంతగా తీసుకోవాలి. వీటి వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు రావు. ఆహారం సరిగ్గా జీర్ణం అవుతుంది. అలాగే మలబద్ధకం లాంటి సమస్యలు దరిచేరవు.

కొవ్వు పదార్థాలను తగినంతగా తీసుకోకపోవడం బరువు తగ్గాలన్నా, మంచి బరువు మెయింటైన్ చేయాలన్నా కొవ్వు అస్సలే తినొద్దని కొందరు అనుకుంటారు. కొవ్వు పదార్థాలను పూర్తిగా దూరం పెడతారు. అయితే శరీరానికి శక్తి వచ్చేది కొవ్వు పదార్థాల నుండే. కాబట్టి రోజు శరీరానికి ఎంత అవసరమే అంత కొవ్వు తీసుకుంటేనే ఆరోగ్యం బాగుంటుంది. రోజంతా ఎనర్జెటిక్‌గా ఉంటారు. అయితే చెడు కొవ్వును కాకుండా మంచి కొవ్వును తీసుకోవాలి. గింజలు, అవకాడోలు, ఆలివ్ నూనె మొదలైన కొవ్వు ఆమ్లాలను తీసుకోవడం చాలా ముఖ్యం. గుండె ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం.

సమతుల్య ఆహారం తీసుకోకపోవడం తీసుకునే ఆహారం సమతుల్యంగా ఉందో లేదో అనేది చాలా చాలా ముఖ్యం. సమతుల్య ఆహారం అంటే.. అందులో కొవ్వులు, ఫైబర్, పోషకాలు, విటమిన్లు అన్నీ శరీరానికి కావాల్సినంతగా ఉండటం ముఖ్యం. తాజా పండ్లు, కూరగాయలు, మాంసం, కోడి గుడ్లు, నూనెలు తీసుకోవడమే సమతుల్య ఆహారం. సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల సగం రోగాలను దూరం ఉంచవచ్చు.

అల్పాహారం చేయకపోవడం ఉదయం రాజులా తినాలి, మధ్యాహ్నం రాకుమారుడిలా తినాలి, రాత్రి పేదవాడిగా తినాలి. అనేది నానుడి. అంటే ఉదయం వేళ మంచి ఆహారం ఎక్కువ మొత్తంలో తీసుకోవాలి. పగటివేళ మితాహారం తీసుకోవాలి, రాత్రి వేళ చాలా తక్కువ మాత్రమే తినాలి. అల్పాహారం చేయకపోవడం వల్ల మధ్యాహ్నం ఎక్కువ మొత్తంలో తినాల్సి వస్తుంది. అలాగే రాత్రి కూడా ఎక్కువ తినేస్తాం. దీని వల్ల బరువు పెరుగుతాం.

అదే నూనెను మళ్లీ ఉపయోగించడం స్వీట్లు, చిరుతిళ్లు చేసినప్పుడు ఎంతో కొంత నూనె మిగిలిపోతుంది. ఈ నూనెను మళ్లీ మరో వంటకానికి ఉపయోగిస్తారు చాలా మంది. కానీ ఇలా చేయడం వల్ల చెడు కొలెస్ట్రాల్ ఎక్కువగా తీసుకోవడం జరుగుతుంది.

# ఇవి తింటే లివర్‌లో చెత్త బయటకు వస్తుంది



మన శరీరంలోని అతి ముఖ్యమైన భాగాల్లో లివర్ ఒకటి. విటమిన్లు, గ్లూకోజ్, విటమిన్లు, ఐరన్ వంటి వాటిని నిల్వ చేసుకొని అవసరమైనపుడు శక్తిని విడుదల చేస్తుంది. తిన్న ఆహారం జీర్ణం కావడానికి పోషకాలు అందడానికి ఉపయోగపడే పైత్యరసాన్ని విడుదల చేస్తుంది. రక్తంలో గ్లూకోజ్ మోతాదులు స్థిరంగా ఉండటానికి ఇది తోడ్పడుతుంది. రక్తంలో కలిసే వ్యర్థాలను, విషతుల్యాలను బయటకు పంపిస్తుంది. లివర్ సరిగ్గా పనిచేయకపోతే శరీర వ్యవస్థలన్నీ కుప్పకూలుతాయి. ఈ క్రమంలో కాలేయాన్ని సురక్షితంగా ఉంచుకోవడం చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. శరీరాన్ని డీటాక్స్ చేసే లివర్‌ను కూడా శుభ్రం చేయడం చాలా ముఖ్యమని చెబుతున్నారు.

ఈ లక్షణాలు కనిపిస్తాయి

లివర్‌లో మలినాలు పేరుకున్నప్పుడు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి.

**తీపి ఎక్కువగా తినాలనిపించడం:** కడుపు నొప్పి, అనారోగ్య భావన, దద్దుర్లు, దురద, గ్యాస్, ఎసిడిటీ, శరీరం నుంచి వాసన, ఒత్తిడి, ఆందోళన, మానసిక కల్లోలం.

**బాదం** బాదంలో విటమిన్ ఈ పుష్కలంగా ఉంటుంది. ఇది యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. విటమిన్ ఇ ఆక్సీకరణ ఒత్తిడితో పోరాడుతుందని, లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుతుందని స్పష్టం చేస్తున్నాయి. మీ లివర్‌ను హెల్తీగా ఉంచుకోవడానికి రోజు నానబెట్టిన బాదం గింజలు తింటే మంచిది.

**బీట్‌రూట్** : బీట్‌రూట్‌లో బీటాలైన్ అనే ఫైటోన్యూట్రియెంట్ ఉంటుంది, ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ రెస్పాన్స్‌కు కారణం అవుతుంది. బీట్‌రూట్‌లో నైట్రేట్లు పుష్కలంగా ఉంటాయి. బీట్‌రూట్‌లో బీటాలైన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది లివర్ ఇన్ఫ్లమేషన్, లివర్ సమస్యలు రాకుండా కాపాడుతుంది. బీటీరూట్ తీసుకుంటే, శరీరంలో డీటాక్స్ ఎంజైమ్స్ పెరుగుతాయి. ప్రతి రోజు బీట్ రూట్ జ్యూస్ తీసుకుంటే లివర్ ఆరోగ్యంగా ఉంటుంది.

**సిట్రస్ పండ్లు:** నిమ్మ, ఆరెంజ్, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో ఫైటోన్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి హై ఫ్యాట్ డైట్ శారీరక ఒత్తిడిని తొలగిస్తాయి. ఈ పండ్లు తింటే లివర్‌లో టాక్సిన్స్ తొలగుతాయి. మీ తరచుగా సిట్రస్ పండ్లు తింటే లివర్ డీటాక్స్ అవుతుంది.

**గ్రీన్ టీ** : గ్రీన్ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు లీవర్ డీటాక్స్‌కు సహాయపడతాయి. గీన్ టీ లివర్‌లోని విష పదార్థాలను నీటిలో కరిగేలా చేసి న్యూట్రల్ చేస్తాయి. మూత్రం ద్వారా వాటిని తొలగించడంలో సహాయపడుతుంది.

**ద్రాక్ష** : నలుపు ద్రాక్షలో యాంటీ ఆక్సిడెంట్ల స్థాయిని పెంచే రెస్వెరాట్రాల్ ఉంటుంది. గ్రేప్ జ్యూస్ తరచుగా తాగితే లివర్ ఇన్ఫ్లమేషన్ నుంచి రక్షిస్తుంది.

**వాల్‌నట్స్** : వాల్‌నట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్యాటీ యాసిడ్ కంటెంట్ పుష్కలంగా ఉంటాయి. వాల్ నట్స్‌లో ఒమేగా 6, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా మెండుగా ఉంటాయి. వీటితో పాటు పాలీఫెనాల్ యాంటీఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. వాల్‌నట్స్ ఫ్యాటీ లివర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

# తులసి, వేప తీసుకుంటే రక్తంలో వ్యర్థాలు తొలగి బ్లడ్ ప్యూరిఫై అవుతుంది



శరీరానికి అతి ముఖ్యమైనది రక్తం. శరీరంలోని అన్ని అంగాలకు కావల్సిన పోషకాల్ని అందించేది రక్తమే. ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా రక్తంలో వ్యర్థాలు పేరుకుపోతుంటాయి.

రక్తం ఎప్పుడూ శుభ్రంగా ఉండాలి. రక్తంలో వ్యర్థాలుంటే వివిధ రకాల వ్యాధులు చుట్టుముడుతుంటాయి. రక్తంలో వ్యర్థ పదార్థాల వల్ల చర్మ సంబంధిత సమస్యలు కూడా ఉత్పన్నమౌతుంటాయి. ఆరోగ్యంగా ఉండాలంటే రక్తాన్ని శుభ్రం చేయడం చాలా అవసరం. డైట్‌లో కొన్ని వస్తువుల్ని చేర్చడం ద్వారా రక్తాన్ని శుభ్రం చేయవచ్చు.

**తులసి:** తులసిలో న్యూట్రియంట్లు పుష్కలంగా ఉంటాయి. తులసి ఆకుల్లో ఉండే ఆక్సిజన్ కారణంగా రక్తం శుభ్రమౌతుంది. ఇందులో యాంటీ సెప్టిక్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి వ్యాధుల్ని దూరం చేయడంలో దోహదపడతాయి. తులసి అనేది ఇమ్యూన్ సిస్టమ్‌ను బలంగా చేస్తుంది.

**వేప:** వేప రక్తాన్ని శుభ్రం చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో యాంటీసెప్టిక్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. వేపాకుల్ని నమిలి తినడం వల్ల శరీరం డీటాక్స్ అవుతుంది. రక్తంలో ఉండే వ్యర్థాలు దూరమౌతాయి. వేపాకులు శరీరాన్ని పూర్తిగా ఆరోగ్యంగా మార్చుతాయి.

**బీట్‌రూట్:** బీట్‌రూట్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. బీట్‌రూట్‌లో బీటో సయామిన్ ఉంటుంది. ఇది రక్తాన్ని శు భ్రం చేసే పని చేస్తుంది. బీట్‌రూట్ జ్యూస్ లేదా బీట్‌రూట్ సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. చాలా వ్యాధుల్ని కూడా దూరం చేస్తుంది.

**పసుపు:** పసుపు ఔషధ గుణాలతో నిండి ఉంటుంది. ఇందులో యాంటీ సెప్టిక్ గుణాలు రక్తాన్ని శుభ్రం చేస్తాయి. ఇందులో ఉండే కర్‌క్యూమిన్ ఆరోగ్యానికి ప్రయోజనకరం. పసుపు తీసుకోవడం వల్ల రెడ్ బ్లడ్ సెల్స్ పెరుగుతాయి. ఐరన్ లోపం దూరమౌతుంది.

**బెల్లం:** బెల్లంలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో పేరుకున్న వ్యర్థాల్ని చాలా సులభంగా తొలగించగలదు. బెల్లం తినడం వల్ల ఐరన్ లోపం దూరమౌతుంది. బెల్లంతో జీర్ణ సంబంధిత సమస్యలైన అజీర్తి, మలబద్ధకం దూరమౌతాయి. బెల్లం తినడం వల్ల హిమోగ్లోబిన్ పెరుగౌతుంది.

**వెల్లుల్లి:** వెల్లుల్లి రక్తానికి చాలా చాలా మంచిది. ఇందులో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. వెల్లుల్లి తినడం వల్ల రక్తం శుభ్రమౌతుంది. బెల్లంతో బ్లడ్ ప్రెషర్ కూడా నియంత్రణలో ఉంటుంది.

## పదవీ విరమణ చేసిన హోంగార్డుకు ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీమురళీకృష్ణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కైలాసగిరి ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ నందు హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన పి.శంకరరావు హెచ్.జి. నెం.518కు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల ఒక రోజు డ్యూటీ అలవెన్స్ రూ.3,87,660/-ల చెక్‌ను తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆర్థిక సహాయంగా అందజేశారు.

జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ క్వార్టర్స్ నందు ప్రశంసాపూర్వకమైన విధులు నిర్వహిస్తూ, పోలీసు శాఖకు మెరుగైన సేవలు అందించాడని ఈ సందర్భంగా హోంగార్డు శంకరరావును అభినందించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తున్న హోంగార్డు ఎవరైనా విధి నిర్వహణలో మరణించిన లేదా పదవీ విరమణ పొందిన వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను ఆర్థిక సహాయంగా అందచేస్తారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలనధికారి బి.శారద, జూనియర్ అసిస్టెంట్ ఎం.వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 'విశాఖ బాలోత్సవం' లో 'తెలుగులో మాట్లాడడం' పై పోటీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరంలో సెంట్ ఆంటోనీ తెలుగు మీడియం, ఇంగ్లీషు స్కూల్‌లో 3 వ రోజు ఉదయం 10 గంటలకు మట్టి బొమ్మలు తయారీతో ప్రారంభం అయ్యింది. మొత్తం 4 వేదికలపై సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. గ్రూపు డాన్స్‌లతో గత రెండు రోజులు కంటే ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలలో క్లాసికల్, సోలో, బృంద నృత్యాలు, మైం, ఫ్యాన్సీ డ్రెస్, కోలాటం, జానపద నృత్యాలు లలో పోటీలు జరిగాయి. అకాడమిక్ ఈవెంట్స్‌లో క్విజ్, తెలుగులో మాట్లాడడం, బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్, ఫైర్ లెస్ కుకింగ్ అంశాలపై నిర్వహించడం జరిగింది. పిల్లల కేరింతల తో పండుగ వాతావరణంలో బాలోత్సవం జరుగుతున్నది. పిల్లలను ఈ ఉత్సవానికి సిద్ధం చేసిన తలిదండ్రులు పాఠశాలల యాజమాన్యాలను అభినందిస్తున్నారు.

వైవిధ్య భరితరమైన అంశాలను ఎంచుకొని ప్రదర్శనలు చేయడం ఈ బాలోత్సవం ప్రత్యేకత.

## జనసేన పార్టీ కార్యదర్శిగా రామ గోవింద నియామకం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శిగా అనకాపల్లి జిల్లా, పరవాడ మండలం, ఈ బోనంగి గ్రామానికి చెందిన బుగిడి రామ గోవింద రావు నియమితులయ్యారు.

జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఈ నియామకానికి సంబం ధించి శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. పార్టీ అప్పజెప్పిన బాధ్యతను తు.చ. తప్పకుండా పాటిస్తానని, అందరినీ కలుపుకొని రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీని బలోపేతం చేసి అధికారంలోకి తీసుకురవడమే లక్ష్యంగా పనిచేస్తానని ఈ సందర్భంగా బుగిడి పేర్కొన్నారు. తనకు ఈ బాధ్యత అప్పజెప్పిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, పదవి రావడానికి కృషి చేసిన ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, పెందుర్తి జనసేన పార్టీ నాయకులు మోటూరు సన్యాసి నాయుడుకు గోవిందరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** అంగన్వాడీలు ప్రభుత్వం ముందు ఉంచిన న్యాయమైన సమస్యలు పరిష్కరించకపోగా బలవంతంగా అంగన్వాడి కేంద్రాలను తెరిపించడాన్ని నిరసిస్తూ నల్ల చీరలు ధరించి ధర్నా నిర్వహించి, యలమంచిలి తహసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నాయుడుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరావు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీని అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, ఐ.సి.డి.ఎస్‌కు బడ్జెట్ పెంచాలని, ప్రీ స్కూల్ బలోపేతం చేయాలని, హెల్పర్లకు ప్రమోషన్లు, నిబంధన రూపొందించాలని, ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలు పెంచాలని, సర్వీస్‌లో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా ఇవ్వాలని, వైయస్సార్ సంపూర్ణ పోషణ మినీ చార్జీలు పెంచాలి, గ్యాస్ సిలెండర్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలి, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలి, ఎఫ్.ఆర్.ఎస్‌ను రద్దు చేయాలి, 2017 నుండి టీఏ బిల్లులు, ఇతర బకాయిల బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గతంలో పాదయాత్ర చేసినప్పుడు తెలంగాణ కన్నా ఆంధ్రాలో అదనంగా జీతాలు పెంచుతామని ఇచ్చిన హామీ, నేటికీ నాలుగున్నర సంవత్సరాలు పూర్తయినా చిత్త శుద్ధితో వ్యవహరించడం లేదని అంగన్వాడి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలనీ లేకుంటే వారి పోరాటం మరింత ఉద్రిక్తం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, అంగన్వాడి యూనియన్ నాయకులు బి జయ, నారాయణమ్మ, శశికళ, రత్నం, వరలక్ష్మి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, మినీలు పాల్గొన్నారు.

## పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పెండింగ్‌లో ఉన్న ఫారం 6,7,8 దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు, కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాలోని సహాయ ఎలెక్టోరల్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, మరణించిన వారి పేర్లు తొలగింపులో అత్యంత జాగ్రత్త వహించాలని, అవసరమైతే కుటుంబ సభ్యులతో పంచనామా నిర్వహించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. వారం రోజులు పైబడి, 15 రోజుల పైబడి దరఖాస్తులు అధిక సంఖ్యలో పెండింగ్ ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్త పరిచిన కలెక్టర్ ఆదివారం తిరిగి సమీక్ష నిర్వహిస్తానని చెప్పారు.

పోలింగ్ కేంద్రాలు త్వరగా పరిశీలించి లోటుపాట్లు తెలియజేయాలని ఆదేశించి నప్పటికీ కేవలం తొమ్మిది మండలాల నుండి మాత్రమె నివేదికలు అందాయని, మిగిలిన మండలాల నుండి త్వరగా నివేదికలు అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రానికి రహదారి, పోలింగ్ కేంద్రానికి ర్యాంప్, విధ్యుత్, తదితర సదుపాయాలు పరిశీలించి నివేదికలు అందించాలని ఆదేశించారు.

జేసి శివ శ్రీనివాసు మాట్లాడుతూ, డబుల్ ఎంట్రీ, శాశ్వత వలసలు, జీరో డోర్ నంబర్లతో ఓటర్లు, ఒకే ఇంట్లో పది కంటే ఎక్కువ ఓటర్లను గుర్తించాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసి మరియు పాడేరు ఎలెక్టోరల్ అధికారి జే. శివ శ్రీనివాసు, డిఆర్ఓ పి.అంబేద్కర్, అరకు నుండి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి మరియు అరకు ఎలెక్టోరల్ అధికారి వి. అభిషేక్, రంపచోడవరం నుండి సబ్ కలెక్టర్ మరియు ఎలెక్టోరల్ అధికారి శుభం బన్సాల్, మండలాల నుండి తహసిల్దార్లు (ఎఇఆర్ఓలు) తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా 'రిలయన్స్ హెల్త్ గ్లోబల్' ఆవిష్కరణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (ఆర్జీఐసీఎల్) 'రిలయన్స్ హెల్త్ గ్లోబల్' అనే హెల్త్‌కేర్ పాలసీని ప్రారంభించినట్లు రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ సీఈవో రాకేష్ జైన్ తెలిపారు. భారతీయులకు గ్లోబల్ హెల్త్‌కేర్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ పాలసీ హెల్త్ అసమానమైన ఫీచర్లను కలిగి ఉందన్నారు. ఆరోగ్య బీమా ఆఫర్ల ల్యాండ్‌స్కేప్‌ను పునర్నిర్వచించిందని తెలిపారు. క్యాన్సర్, బైపాస్ సర్జరీ వంటి క్లిష్టమైన అనారోగ్యాలతో సహా విదేశీ చికిత్స కోసం దాని సమగ్ర కవరేజీకి మించి, ఈ పాలసీ దాని అసాధారణమైన దేశీయ కవరేజీకి ప్రత్యేకంగా నిలుస్తుందని తెలిపారు. అపరిమిత మొత్తం బీమాతో ఇది పాలసీదారులకు అసమానమైన భద్రత, మనశ్శాంతిని అందిస్తూ ఆరోగ్య బీమా నమూనాను పునర్నిర్వచిస్తుందని పేర్కొన్నారు.

ప్రణాళికాబద్ధమైన హాస్పిటలైజేషన్‌తో పాటు ఈ పాలసీ ప్రయాణం, వసతి, ఎండ్-టు-ఎండ్ వీసా, సహాయ సేవలు, లాస్ట్ పాస్‌పోర్ట్ లేదా ఎమర్జెన్సీ క్యాష్ వంటి అత్యవసర పరిస్థితులను కలిగి ఉంటుందన్నారు. ఈ పాలసీని వేరుగా ఉంచేది యూఎస్డీ ఒక మిలియన్ వరకు భారీ మొత్తం-భీమా కవరేజీ, విదేశాల్లో చికిత్స పొందుతున్నప్పుడు భద్రతను నిర్ధారిస్తుందని తెలిపారు. రిలయన్స్ గ్లోబల్ హెల్త్ పాలసీ పాలసీదారు ఆరోగ్య సంరక్షణ ప్రయాణంలో ప్రతి అడుగులో స్థిరమైన భాగస్వామిగా ఉండాలనే రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ నిబద్ధతను నొక్కిచెప్పడం ద్వారా ఆసుపత్రిలో చేరే ముందు, పోస్ట్, సెకండ్ ఒపీనియన్, యాక్సిడెంటల్ రిహాబిలిటేషన్‌ను కవర్ చేయడం ద్వారా విస్తృతమైన మద్దతును అందిస్తుందని తెలిపారు. గది అద్దెపై ఎటువంటి పరిమితులు లేకుండా ఎయిర్ అంబులెన్స్ నుంచి అవయవ దాత ఖర్చుల వరకు అన్నీ కలిసిన ప్రయోజనాలతో రిలయన్స్ హెల్త్ గ్లోబల్ మనశ్శాంతిని నిర్ధారిస్తుందన్నారు.

'రిలయన్స్ హెల్త్ గ్లోబల్' అనేది విప్లవాత్మకమైన ఆరోగ్య సంరక్షణ పాలసీ అన్నారు. భారతదేశం గ్లోబలైజ్ అవుతున్నందున చాలా మంది భారతీయులు పని కోసం లేదా విశ్రాంతి కోసం విదేశాలకు వెళుతూనే ఉన్నారన్నారు. భారతదేశం, విదేశాలకు విడివిడిగా బహుళ పాలసీలను కొనుగోలు చేయడంలో వారి బాధను తొలగించడం అత్యవసరమన్నారు. దేశీయంగా అపరిమిత బీమా మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఒక మిలియన్ డాలర్ వరకు వస్తుందన్నారు. ఆరోగ్య బీమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మా నిబద్ధత గ్లోబల్ హెల్త్‌కేర్ ఎక్సలెన్స్‌కు తిరుగులేని మద్దతు అందించడానికి, కస్టమర్‌లకు శాంతిని అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

## సమత కళాశాలలో ఓటు హక్కుపై అవగాహన సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 18 సంవత్సరముల నిండిన ప్రతివారు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సమత కళాశాల డీన్ డాక్టర్. ఎస్. విజయ రవీంద్ర విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి కె. రామారావు (డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ ఆఫీస్) మాట్లాడుతూ నీ ఓటే నీయొక్క భవిష్యత్తును నిర్ణయిస్తుంది కావున తప్పకుండా ఓటును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలియజేశారు. అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటే బలమైన ఆయుధం. ఇది మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలియజేశారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కనకమహాలక్ష్మి అమ్మవారి సారె ఊరేగింపు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** పట్టణ మున్సిపాలిటీలో ధర్మవరం వీధిలో కొలువైయున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలలో భాగంగా ప్రతీ సంవత్సరం వలే ధర్మవరం మహిళలు అమ్మవారి సారెను పట్టణం వీధులలో ఊరేగింపుగా తీసుకుని వెళ్లి అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో భవానీ మాలధారణ భక్తులు, కమిటీ సభ్యులు కొఠారు సాంబ, తాటిపాకల చిన్ని(భవాని), ఎ బి ఎల్ రాజు, వెంకట్రావ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో ఉద్యోగం చెయ్యాలి




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం మరియు ఐటీడీఏ సంయుక్త ఆధ్వర్యంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, పాడేరు నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.అభిషేక్ మాట్లాడుతూ యువత ఈ గొప్ప అవకాశం సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగం ఎక్కడ ఇచ్చినా చేయటానికి సిద్ధంగా ఉండాలని, అంకిత భావంతో పని చేయాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో 11 కంపెనీలు పాల్గొన్నాయి. ఈ జాబ్ మేళాకి 174 మంది హాజరు కాగా 74 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలిస్ అనిల్ పులిపాటి, జిల్లా ఉపాధి అధికారి సంగీత, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా నైపుణ్యవృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలు అందజేసి వారిని అభినందించారు.

## బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుదాం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో పంచాయతీలను బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దటానికి అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ మిషన్ సూచనల మేరకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని 22 మండలాల ఎంపిడిఓలు, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సుమారు పది వేల మరుగు దొడ్ల అవసరం ఉనట్లు అంచనా వేయటం జరిగిందని, సచివాలయ ఇంజినీరింగ్ సహాయకులు, పంచాయతి కార్యదర్శి, వాలంటీర్ సర్వే చేసి మరుగుదొడ్ల అవసరాన్ని గుర్తించాలని ఆదేశించారు. అవసరమైన మరుగుదొడ్ల వివరాలను స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ వెబ్‌సైట్‌లో నమోదు చేయటం ద్వారా ఎంపిడిఓ డౌన్‌లోడ్ చేసుకుని ఆర్ డబ్ల్యుఎస్‌కు పంపించటం జరుగుతుందని, వాటికి జిల్లా కలెక్టర్ పరిపాలనా పరమైన మంజూరులు జారీ చేయటం జరుగుతుందని వివరించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల లబ్ధిదారుల వివరాలు బ్యాంకు ఖాతా వివరాలు తీసుకొని, మంజూరు అనంతరం జియో టాగింగ్ చేయాలని ఆదేశించారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని లబ్ధిదారులు రెండు సైజులలో నిర్మించుకోవచ్చని, మరుగుదొడ్ల నిర్మాణ సైజును బట్టి వారికి చెల్లింపులను రెండు దశాలలో నేరుగా లబ్ధిదారు ఖాతాకు జమ చేయటం జరుగుతుందన్నారు. 4 x 3 అడుగుల సైజులో నిర్మిస్తే రూ.12.000లు, 6x4 సైజులో నిర్మిస్తే రూ.15,000లు రెండు దశలలో చెల్లించటం జరుగుతుందన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి ఆర్ డబ్ల్యు ఎస్ పర్యవేక్షక ఇంజినీర్ లీలా కృష్ణ, మండలాల నుండి ఎంపిడిఓలు, ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు బకాయిపడ్డ జీతాలు చెల్లించకుంటే సమ్మె చేస్తాం

## జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో వివిధ పంచాయితీలలో పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్, కాంట్రాక్టు కార్మికులకు 2 నుంచి 8 నెలలు వరుకు బకాయిపడ్డ జీతాలు పెండింగులో ఉన్నాయి. తక్షణమే చెల్లించకుంటే సమ్మె చేస్తాం అని ఆంధ్రప్రదేశ్ పంచాయితీ మరియు స్వచ్ఛ భారత్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లాప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు.

శనివారం నియోజకవర్గంలో వివిధ పంచాయతీ కార్మికులతో సమావేశాలలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్ని మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి ప్రజారోగ్యం పరిరక్షణకు పాటుపడుతున్న కార్మికుల విషయంలో ప్రభుత్వాలు మారినా వారి జీవన స్థితి మారడంలేదన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి స్వచ్ఛ భారత్ మిషన్‌లోని కార్మికులకు వేతనాలు 6000- నుండి 10,000 లకు పెంచుతున్నట్లు జీవో680 విడుదల చేసినా అమలుకు నోచుకోలేదన్నారు. కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలి అన్నారు. పంచాయితీ కార్మికులు మున్సిపల్ కార్మికుల మాదిరిగానే సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల అనుగుణంగా నమానమనీ, సమాన వేతనం అములు చేయాలి, ప్రతినెల 5వతేదిలోపు వేతనాలు చెల్లించి, భద్రతా సౌకర్యాలు, పనిముట్లు సకాలంలో అందించాలన్నారు. గుర్తింపు కార్డులు ఇచ్చి సంవత్సరానికి 3 జతల బట్టలు ఇవ్వాలి, సామాజిక భద్రతా చట్టంలో భాగంగా కార్మికులందిరికి పిఎఫ్. ఇ.యస్.ఐ. సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వాయిబోయిన. శేఖర్, పంచాయితీ కార్మికులు చేవ్వేటి నేస్తాలు, నాయుడు, కొండబాబు, అర్జున, మాణిక్యం, రామచంద్ర రావు, లక్ష్మణ రావు, రామ మోహన్ రావు, రామారావు, రమణ పాల్గొన్నారు.

# పన్నులతో ప్రజల నడ్డి విరుస్తున్న వైసిపి ప్రభుత్వం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పన్నులతో ప్రజల నడ్డి విరుస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి చుక్కలు చూపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. నాలుగున్నర సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వం ఉద్యోగులను, ఆశా వర్కర్లను, అంగన్వాడి వర్కర్లను, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను, భవన నిర్మాణ కార్మికులను, నిరుద్యోగ యువకులను, ఉపాధ్యాయులను, సిపిఎస్ ఉద్యోగులను, ఇలా కోటి 50 లక్షల మందిని వేధించడం వల్ల వైసిపి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత చూపుతున్నారని, రానున్న ఎన్నికల్లో జగన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని వెంకటరావు అన్నారు. గతంలో వీరందరూ జగన్ రెడ్డి మోసపూరతమైన హామీలు మాటలకు నమ్మి వైసీపీని గెలిపించారని ఇప్పుడు వీరందరూ బాధితులేనని, గత ఎన్నికల్లో వైసీపీకి తెలుగుదేశం పార్టీకి వ్యత్యాసం 33 లక్షల ఓట్లు మాత్రమేనని ఇప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోటి మంది ఓటర్ల ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వచ్చే ఎన్నికల్లో వైసిపి కనుమరుగవడం ఖాయమని వెంకట రావు జోశ్యం చెప్పారు. జగన్ రెడ్డి పన్నులు బాదుడు 20 వేల కోట్లు పెట్రోల్ డీజిల్ పై ముక్కు పిండి భారీగా వసూలు చేసుకున్నారని, బస్ చార్జీల రూపంలో 5300 కోట్లు దారుణంగా విధించారని కరెంటు చార్జీలు పదిసార్లు పెంచి 25 వేల కోట్ల రూపాయలు వినియోగదారుల నుండి దోచుకున్నారని, విలువ ఆధారిత పన్ను ఇంటి పన్ను 15% ప్రతి సంవత్సరం పెంచి 1000 కోట్లు వేసారని, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి అవకాశాలను దెబ్బ కొట్టి ఇసుక అమ్ముకొని 4200 కోట్లు ప్రజలపై భారం వేశారని, ఇక మద్య నిషేధం విధిస్తామని చెప్పి మద్యం సేవించే వారిపై ధరలు పెంచి 34 వేల కోట్లు భారం వేసారని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇచ్చిన గృహాలపై ఓటిఎస్ పేరుతో 4000 కోట్ల రూపాయలు పేద ప్రజలపై దారుణంగా వసూలు చేశారని, రిజిస్ట్రేషన్‌లపై 1000 కోట్లు, కొత్త వాహనాల కొనుగోలుపై 1050 కోట్లు, పీజీ విద్యార్థులపై 1400 కోట్లు, చెత్త పన్ను 400 కోట్లు, ఇలా ప్రజలపై పడి పన్నులు రూపంలో దోచుకుని ప్రజలకు సంక్షేమ పథకాలు 2 లక్షల 38 వేల మందికి అందిస్తున్నామని, 10 లక్షలు అప్పులు చేసి ఇచ్చింది గోరంత చెప్పేది కొండంత, ఇక జగన్ రెడ్డి ప్రభుత్వ కార్యకలాపాలకు విదేశాల పర్యటనకు విచ్చలవిడిగా ఖర్చులు సుమారు 800 కోట్ల రూపాయలు ఉంటుందని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ వచ్చే ఎన్నికల్లో నన్నే గెలిపించాలని వగల ఏడుపులు ఏడుస్తున్నారని దీనంగా మరొక్కసారి మోసం చేయడానికి శంకుస్థాపనలు, నిరుద్యోగులకు ఉద్యోగాలని హడావిడిగా నోటిఫికేషన్లు, పెన్షన్లు, 3000 వేలు, ఆరోగ్యశ్రీ 25 లక్షలకు చేయడం విశాఖపట్నంలో మెట్రో రైలు ఇప్పుడే జ్ఞాపకం వస్తున్నాయని, ఇవన్నీ ప్రజల్ని మోసం చేయడానికి తప్ప వచ్చే ప్రభుత్వం చేయవలసిన పనులను మేమే చేస్తామని ఆర్భాట ప్రకటనలు చేస్తున్నారని జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. విలేకరుల సమావేశంలో కాంద్రేగుల సత్యనారాయణ, కొణతాల కారుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మారేడుపూడిలో పర్యటించిన వైసిపి నేత రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలం మారేడుపూడి గ్రామంలో శనివారం వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను రత్నాకర్ దృష్టికి తీసుకువచ్చారు. వీటిలో ప్రధానంగా గ్రామంలో తాగునీటికి ఇబ్బందులున్నాయని వివరించారు. గ్రామంలో ఒకటే వాటర్ ట్యాంకు ఉందని అయితే జనాభాకు తగిన సామర్థ్యం లేకపోవడంతో తాగునీరు సరిపోవడం లేదని, మరొక ట్యాంకును ఏర్పాటు చేస్తే తాగునీటి సమస్య తీరుతుందని వివరించారు. ఎప్పుడైనా మోటారు రిపేరు అయితే ఐదారురోజుల పాటు తాగునీటి సరఫరా కాకపోవంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. గ్రామంలో చేతిపంపు బోరు కూడా లేదని, ఉన్న ఒక్కటి చాలాకాలంగా డమ్మీగా పడి ఉందన్నారు. కావున మరొక వాటర్ ట్యాంకును ఏర్పాటుచేస్తే కొంతమేర నీటి అవసరం తీరుతుందని, అలాగే ఒక హ్యాండ్ బోర్ అయినా వేయించాలని గ్రామస్తులు రత్నాకర్‌ను కోరారు. దీంతో గ్రామంలో పర్యటించిన రత్నాకర్ చేతిబోరు ఎక్కడవేస్తే అందరికీ అందుబాటులో ఉంటుందనే విషయంపై గ్రామస్తులతో చర్చించారు. చేతిపంపు వేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇంకా గ్రామంలో మెయిన్‌రోడ్డులో తప్ప వీధుల్లో లైట్లు లేవని వివరించారు. అలాగే మారేడుపూడి జంక్షన్ హైవే వద్ద ఆర్టీసీ 500 నెంబర్ బస్సులు నిలుపుదల చేయకపోవడంతో వివిధ పనులపై బయట ప్రాంతాలకు వెళ్లే అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులున్నాయని, ఇక్కడ 500 బస్సుకు స్టాప్ కల్పించాలని కోరారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు ఇక్కడ నిలుపుదల చేసేలా చూస్తామన్నారు. ముందుగా గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, సచివాలయం, ఆరోగ్య కేంద్రాలను రత్నాకర్ పరిశీలించారు. అక్కడి సిబ్బందితో మాట్లాడి ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జెర్రిపోతుల ధర్మారావు, గుండ్రాళ్ల కన్నారావు, ఈగల వరహాలు, సర్పంచ్ సాలాపు సన్యాసిరావు, ఈగల నాయుడు, మాడిసి పైడిరాజు, సాలాపు ఈశ్వరరావు, కంచిపాటి సతీష్, సాలాపు నాగేంద్రబాబు, ఈగల మహలక్ష్మి నాయుడు, సాల్లాపు చిన్నారావు, సాలపురెడ్డి హేమంత్, సాలాపు సోమేష్, మాడిసి సన్యాసిరావు, కార్తీక్, ఈగల శ్రీను, పీటా త్రినాధ్, రాయి నర్సింగరావు, నూకరాజు, యానపు శ్రీనివాసరావు, ఈగల రమేష్, అక్కిరెడ్డి అర్జున్, గన్ను రాజేష్, ఈగల అప్పారావు, మాడిసి తాతారావు, మాడిసి రామునాయుడు, రాయి రమేష్, ఇందల రాజు, పలువురు మహిళలతోపాటు బొడ్డ పాటి చినరాజారావు, ఇంటి త్రినాధ్, నంబారు రమణ, నందవరపు కుమార్, బొడ్డపాటి భూపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న ఆర్ ఏ ఆర్ ఎస్ లో కిసాన్ మేళా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఈ నెల 19వ తేదీన 64వ కిసాన్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆర్ఏ ఆర్ఎస్ సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ పివికే జగన్నాథ రావు తెలిపారు. శనివారం పరిశోధన స్థానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం జిల్లాకే పరిమితంగా నిర్వహిస్తున్న కిసాన్ మేళాను నాలుగు జిల్లాల పరిధిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వాతంత్రం రాక మునుపు 1913లో ఆర్ ఎఆర్ఎస్ ఏర్పాటు అయిందని 110 సంవత్సరాల చరిత్ర ఎలా ఈ సంస్థ ద్వారా 21 రకాల చెరుకు వంగడాలను శాస్త్రవేత్తలు రూపొందించడం జరిగిందన్నారు. రైతులకు మేలైన సూచనలు సలహాలు అందజేసేందుకు వ్యవసాయంలో కొత్త మెలకువలు తెలుసుకొనేందుకు కిసాన్ మేళా వంటి కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. ఈనెల 19న జరిగే కిసాన్ మేళా కార్యక్రమం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ మరియు సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన రెడ్డి ప్రారంభిస్తారు అన్నారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రులు పీడిక రాజన్న దొర, బూడి ముత్యాల నాయుడు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, గౌరవ అతిథిగా శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.ఎస్ నాగిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సలహాదారు ఐ. తిరుపాల్ రెడ్డి, విశాఖ మేయర్ జి.హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, సభ సభ్యులు విజయ సాయిరెడ్డి, అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి, ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ అండ్ సహకారం ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానంద రెడ్డి, ఉద్యానవన శాఖ ప్రభుత్వ సలహాదారు పి. శివప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీ వేపాద చిరంజీవిలు, జిల్లా కలెక్టర్ పలువురు శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొంటారని తెలిపారు.

# మత్స్యకారుల ఉపాధి పై నారా లోకేష్‌కు బహిరంగ లేఖ

## చింతకాయల సుజాత ముత్యాలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఫార్మాసిటీలో మత్స్యకారులకు ఉపాధి కల్పించండి మరియు ఫార్మసిటీ కాలుష్యం బారి నుండి మత్స్య సంపదను కాపాడండి, అంటూ ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర పరవాడ మండలంలో చేపట్టిన సందర్భంగా శనివారం మెయిల్ ద్వారా బహిరంగ లేఖ అందజేశారు.

అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో గల ముత్యాలం పాలెం, దిబ్బపాలెం, జాలారిపేట సమ్మింగిపాలెం గ్రామాలు, కలవు గ్రామాలలో సుమారు 10 వేల మంది మత్స్యకారులు కలరు. అందరూ చేపల వేట జీవనాధారంగా చేసుకొని బ్రతుకుతున్నారు. పరవాడలో ఫార్మాసిటీ వ్యర్థ జలాలను పైపులైన్ల ద్వారా మా జీవనాధారమైన సముద్రంలోకి విడిచి పెడుతున్నారు. తద్వారా సముద్ర జలాలు కలుషితం అయిపోయి మత్స్య సంపద నశించిపోయి మత్సకారులకు వేట సాగక, పూటగడవక, పస్తులు ఉండవలసి పరిస్థితి దాపరించింది పిల్లల్ని చదివించుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు ఉపాధి కొరకు ఇతర గ్రామాలకు వలసలు వెళ్ళిపోతున్నారు. ఫార్మాసిటీ కాలుష్యం బారి నుండి మత్స్యకారులను రక్షించండి ఫార్మాసిటీ యాజమాన్యం మా గ్రామానికి చెందిన 500 మంది మత్స్యకారులకు ఉద్యోగాలు ఇస్తామని రాతపూర్వకంగా 2012 సంవత్సరంలో పార్మాసిటీ వద్ద పార్మాసిటీ లో మత్స్యకారులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని ఆమరణ నిరాహారణ దీక్ష చేసిన సందర్భంగాను జిల్లా ఉన్నత అధికారుల సమక్షంలో అగ్రిమెంట్ ఇచ్చి ఉన్నారు నేటి వరకు ఉద్యోగాలు ఇవ్వలేదు. కావున మత్స్యకారుల యందు దయ ఉంచి ఫార్మా సిటీలో మత్స్యకారులకు రావలసిన ఉద్యోగాలు ప్యాకేజీని ఇప్పించి మత్స్యకారులను ఆదుకున్నట్లయితే యావత్ మత్స్యకారులంతా పార్టీలకు అతీతంగా లోకేష్‌కు రుణపడి ఉంటామని తెలియజేశారు.

# సంక్రాంతి లోగా ధాన్యం సేకరణ పూర్తి



**పార్వతీపురం మన్యం/ గొట్టివలస, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ధాన్యం సేకరణ సంక్రాంతి నాటికి పూర్తి చేయుటకు అన్ని చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. గరుగుబిల్లి మండలం గొట్టివలస గ్రామంలో ధాన్యం సేకరణ కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం సేకరణకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని గమనించారు. తేమ శాతం, రవాణా విధానం, రవాణా వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు, ధాన్యం బస్తాల పరిస్థితి, ట్రక్ షీట్ జనరేషన్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలని ఆయన ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో అవసరాలకు పోగా మిగిలిన ధాన్యం మొత్తం కొనుగోలుకు అవకాశం ఉందని ఆయన చెప్పారు. సంక్రాంతి నాటికి ధాన్యం సేకరణ పూర్తి చేయాలని ప్రయత్నిస్తున్నామని, అనివార్య కారణాల వలన జాప్యం జరిగితే జనవరి 20 నాటికి పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. బిజిలు సమర్పించక పోతే ఇతర జిల్లాల మిల్లర్లకు అవకాశం మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలు (బిజిలు) సమర్పించక పోతే ఇతర జిల్లాల మిల్లర్లకు అవకాశం కల్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. బిజిల జాప్యం మూలంగా ధాన్యం సేకరణలో ఇబ్బందులు తలెత్తరాదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం దేవుళ్ల నాయక్, వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# 'యువతా మేలుకో' అంటూ 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని వ్యతిరేకించిన రఘు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆడుదాం ఆంధ్ర అనే పేరుతో ఓట్ల రాజకీయం చేస్తూ, ఇలాంటి జిమిక్కులతో ఎవరిని మోసం చేస్తుంది ఈ ప్రభుత్వం? జి - 20 సదస్సులు నిర్వహించి కోట్ల పెట్టుబడి తెచ్చేసాం అనే మోసపూరిత మాటలు చెప్పారు! విశాఖ జిల్లా ఎంపీ ఎంవీవీ సత్యన్నారాయణ గెలిచి పార్లమెంటులో ఈ రాష్ట్ర ప్రయోజనాలలో ఒక్క దాని కోసం అయిన మాట్లాడారా? ఈరోజు ఈ ఆడుదాం ఆంధ్ర ప్రోగ్రాం నీ వివిధ రకాలుగా ప్రమోట్ చేస్తూ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో అందరికీ తెలిసేలా ప్రచారాలు చేస్తున్నారు. ఏ రోజు అయినా ఈ యువత కోసం జాబ్ మేళాలు పెట్టి ఇంతలా ప్రచారాలు చేశారా? యువతను కూడా ఓటు బ్యాంక్‌గా వాడుకోవాలని చూస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రోజుల వ్యవధిలోనే మా యువత మిమ్మల్ని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నాము అని హెచ్చరిస్తున్నాం.

ఉపాధిలేక కార్మికులు వలసలు పోతున్నారు.

నిరుద్యోగ యువత మత్తుకు అలవాటు పడుతోంది.

ఉన్న ప్రైవేటు కంపెనీలు నీకు భయపడి పక్క రాష్ట్రాలకు తరలి పోతున్నాయి.

ఉద్యోగులు వేతనాల కోసం ఎదురు చూస్తున్నారు.

రిటైర్ అయిన ఉద్యోగులు పెన్షన్ రాక ఇబ్బందులు పడుతుంటే, ఆంధ్రా అప్పుల్లో కూరుకుపోయి అంధకారంలోకి వెళ్తుంటే, ఒకవైపు పక్క రాష్ట్రాలు మన రాష్ట్రాన్ని చూసి జాలిపడి నవ్వుకుంటుంటే, అవేమి పట్టని ముఖ్యమంత్రి యువతను తప్పు దోవ పట్టిస్తూ వచ్చే ఎన్నికల్లో ఓట్ల కోసం ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమం చేపట్టడం చాలా బాధాకరం అని దేవర రఘు అన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా అర్బన్ ప్రోగ్రాం కమిటీ సభ్యుడు మరియు 22వ వార్డ్ జనసేన సీనియర్ నాయకులు దేవర రఘు, టీడీపీ మాజీ కార్పొరేటర్ బొట్ట రమణ, జనసేన 17వ వార్డ్ నాయకులు శ్రీనివాస్ పట్నాయక్, టీడీపీ వార్డ్ ప్రెసిడెంట్ దువ్వి స్వామి, జనసేన 15వ వార్డ్ నాయకురాలు యడ్లపల్లి కళ, 10వ వార్డ్ నాయకులు రాజా రమేష్, 11వ వార్డ్ నాయకులు పల్ల అప్పలరాజు, 22వ వార్డ్ టీడీపీ సీనియర్ నాయకులు ఒమ్మి అప్పారావు, 22వ వార్డ్ జనసైనికులు రాహుల్ చౌదరి, ప్రసాద్, వాసు, గణపతి, అశోక్, శివ, గోవింద్, సాయి, కనకరాజు, టీడీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శంబర పొలమాంబ జాతరను విజయవంతం చేయాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతి గాంచిన శంబర పొలమాంబ జాతర మహోత్సవాలు రాష్ట్ర ఉత్సవంగా వచ్చే జనవరి 22,23,24 తేదీల్లో నిర్వహించుట జరుగుతుందని రెవిన్యూ డివిజనల్ అధికారి కె హేమలత తెలిపారు. మక్కువ మండలం శంబర జాతరపై పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో శనివారం రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్.డి.ఓ) అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.డి.ఓ మాట్లాడుతూ జాతర ప్రశాంతంగా సజావుగా జరగాలన్నారు. వచ్చే ప్రతి భక్తుడు, భక్తురాలు పూర్తి సంతృప్తితో తిరిగి వెళ్లాలని అందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని ఆమె కోరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రం నుండి మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున లక్షలాదిగా భక్తులు తరలివస్తారని అందుకు తగిన ఏర్పాట్లు ఉండాలని ఆమె స్పష్టం చేశారు. గత అనుభవాల దృష్ట్యా లోపాలను సవరించుకుంటూ విజయ వంతంగా చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోలీస్ బందోబస్తు తగినంత ఏర్పాటు చేసి, ఎటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని పోలీస్ శాఖను కోరారు. తాగు నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులూ ఉండరాదని ఆమె అన్నారు. కొలాయిలు, బోర్లు పూర్తి స్థాయిలో పనిచేయాలని ఆమె ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా మరుగుదొడ్లు సిద్ధం చేయాలని ఆమె అన్నారు. గుడికి దగ్గరలో ఉండే గోముఖి నది ప్రవాహాన్ని గమనిస్తూ భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె పేర్కొన్నారు. పారిశుధ్యం పక్కాగా ఉండాలని, పార్వతీపురం, సాలూరు మున్సిపాలిటీల నుండి కార్మికులు, వాహనాలను పంపించాలని ఆమె అన్నారు. జాతర అనంతరం గ్రామంలో పూర్తి పారుశుధ్యం నెలకొనాలని ఆమె స్పష్టం చేశారు. పారుశుధ్యం సక్రమంగా లేకపోవడం వలన తదుపరి రోజుల్లో వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని అన్నారు. అమ్మవారి మారు జాతర ముగిసే మార్చి నెల వరకు ప్రతి మంగళవారం పారుశుధ్యంపై దృష్టి సారించాలని ఆమె స్పష్టం చేశారు. పార్కింగ్ స్థలాలు, వాటికి ప్రవేశం, బయటకు వెళ్లే మార్గాలు పక్కాగా ఉండాలని, అచ్చట స్వచ్ఛంద కార్యకర్తలు ఉండాలని ఆమె పేర్కొన్నారు. అత్యవసర సమయంలో అంబులెన్సులు వెళ్ళుటకు రహదారి అందుబాటులో ఉండాలని ఆమె స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. అత్యవసర పరిస్థితులలో అవసరమగు అన్ని మందులు శిబిరాల్లో అందుబాటులో ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరాలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సిరిమాను తిరిగే రోజున విద్యుత్ సరఫరా నిలుపుదలలో మరిన్ని జాగ్రత్తలు పాటించాలని ఆమె ఆదేశించారు. అవసరమగు విద్యుత్ సరఫరాకు అదనపు ట్రాన్స్ ఫార్మర్‌లు ఏర్పాటు చేయాలని, ప్రతి రహదారి వంపు (కర్వ్) వద్ద విద్యుత్ కాంతులు ఉండాలని ఆమె అన్నారు. దెబ్బతిన్న స్తంభాలను తొలగించాలని ఆమె పేర్కొన్నారు. వనం గుడి వద్ద తక్కువ ఎత్తులో విద్యుత్ తీగలు ఉన్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అగ్నిమాపక యంత్రాలను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రజలకు సమాచారం ఇచ్చుటకు, సమాచారం స్వీకరించుట మైక్‌ల ద్వారా ప్రకటించుటకు పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. కంట్రోల్ ఏర్పాటు చేసి అచ్చట నుండి సమాచారం అందించాలని సూచించారు. మైక్ ద్వారా ఇచ్చే సమాచారం జాతర జరిగే మొత్తం ప్రాంతంలో వినిపించాలని ఆమె అన్నారు. రవాణాకు ఎటువంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని రహదారులు భవనాలు శాఖను సూచించారు. వచ్చే భక్తులకు రవాణా సౌకర్యం ఇబ్బందులు ఉండకుండా తగిన బస్సులు ఏర్పాటు చేయాలని ప్రజా రవాణా శాఖను సూచించారు. దేవదాయ శాఖ అవసరమగు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, కొబ్బరి కాయ కొట్టడాలు కొట్టే స్థలం, చెప్పులు విడిచే స్థలం భక్తులకు విధిగా తెలియాలని, ప్రసాదం తయారీలో పరిశుభ్రత విధిగా పాటించాలని - ఎటువంటి కల్తీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. సిసి టివిలు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు.

జిల్లా దేవదాయ అధికారి డివివి ప్రసాద్‌రావు జాతర తేదీలను వివరించారు. ఈ నెల 18న పెద్దమ్మ వారి చాటింపుతో ప్రారంభమై 2024 మార్చి 26వ తేదీన జరిగే చండి హెూమం, మహాన్నదానంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ప్రధానంగా జనవరి 22వ తేదీన తోలెళ్ళ ఉత్సవం, 23న అమ్మవారి సిరిమాను ఉత్సవం, 24న అనుపోత్సవం జరుగుతాయని చెప్పారు. జనవరి 30వ తేదీ మంగళవారం నుండి మార్చి 26వ తేదీ మంగళవారం వరకు మారు జాతర పది వారాలు జరుగుతాయని ఆయన వివరించారు.

డీఎస్పీ జి మురళీధర్ మాట్లాడుతూ 4గురు డీఎస్పీలు, 12 మంది ఇన్స్పెక్టర్‌లు, 38 మంది ఎస్ ఐ లతో సహా మొత్తం 673 మందిని గత ఏడాది బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విపత్తు స్పందన అధికారి కె.శ్రీనివాస బాబు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారి ఓ ప్రభాకర రావు, ప్రజా రవాణా డిపో మేనేజర్ ఇకెకె దుర్గ, వైద్య శాఖ ప్రోగ్రాం అధికారి డా॥ ఎం. వినోద్, సాలూరు మండల రెవిన్యూ అధికారి ఆర్. బాల మురళి, మక్కువ మండల అభివృద్ధి అధికారి పి. దేవకుమార్, శంబర పొలమాంబ దేవాలయాల ఈ. ఓ. వి. వి. నారాయణ, శంబర పొలమాంబ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ పూడి దాలినాయుడు, శంబర ఎం. పి. టి. సి తీళ్ళ పోలి నాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎంవీవి పాదయాత్ర



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజకవర్గంలో గౌరవనీయులు విశాఖ పార్లమెంట్ సభ్యులు, వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవి సత్యనారాయణ అట్టహాసంగా పాదయాత్ర విశాఖ స్థానిక జీవీఎంసీ 13వ వార్డు JNnURM కాలనీ, పైనాపిల్ కాలనీ నుండి, రామకృష్ణాపురంలో ప్రారంభించారు. ఈ మేరకు తొలుతగా దారపాలెం బంగారమ్మ అలయాన్ని సందర్శించి అనంతరం గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించి పాదయాత్ర ప్రారంభించారు ఈ క్రమంలో ఎంవివికి స్థానికులు ప్రజలు అడుగడుగునా పూలమాలలు వేస్తూ హారతులు పట్టారు. అదేవిధంగా వాడ వాడలా గడపగడపకు వెళ్లి స్థానిక మౌలిక వసతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటలకు మొదలుకొని సాయంత్రం వరకు నిర్వహించిన మొదటి రోజు పాదయాత్రలో భాగంగా ప్రజలు దారి పొడుగునా నీరాజనాలు పలికారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలే ధ్యేయంగా వాటిని పరిష్కరించే దిశగా ముందుకు తీసుకెళ్లే విధంగా ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అని, రానున్న కాలంలో మరల ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని మళ్లీ ఆయనను ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వెల్లడించారు. ప్రతి ప్రాంతంలో ప్రతి వీధి వీధికి పాదయాత్రగా వెళ్లి వారి సమస్యలను వెనువెంటనే సత్వర పరిష్కారం కోసం ఎల్లవేళలా ప్రజలకు అండగా నిలుస్తానని పేర్కొన్నారు. ఈ పాదయాత్ర సుమారు రెండు నెలలకు పైగా నియోజకవర్గంలో కొనసాగుతుందని తెలిపారు. అయితే ఇప్పటికే జరిగిన పాదయాత్రలో భాగంగా ప్రతి ఒక్కరూ ఆప్యాయతగా నేరుగా తమ వద్దకు వచ్చి సమస్యలను తెలియజేశారని పేర్కొన్నారు. వాటిని పరిష్కార దిశగా చేపడుతున్నానని కూడా ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్, పేర్ల విజయ్ చంద్ర, తూర్పు ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, నగర సిసిఎల్ అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, స్టేట్ మైనారిటీ ఉపాధ్యక్షుడు ఎం డి ఫరుఖి, నగర మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి, తూర్పు నియోజకవర్గ కార్పొరేటర్లు, పలు కార్పొరేషన్‌ల డైరెక్టర్లు, చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల పర్యవేక్షణే పిల్లల విజయానికి సోపానం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** తల్లిదండ్రుల పర్యవేక్షణ పిల్లల విజయానికి సోపానమని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింద రావు అన్నారు. పాచిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రత్యేక అధికారిగా తల్లిదండ్రులతో పాఠశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల దృష్టి సారించాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు బోధన చేసి, ఆ అంశాన్ని బాగా అర్థం చేసుకోవాలని తెలియజేసారని దానిని ఇంటి వద్ద సమయం కేటాయించి నేర్చుకునే పర్యవేక్షణ తల్లిదండ్రులు చేయాలన్నారు. మార్చి 18 నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని ఆయన చెప్పారు. పదవ తరగతి ప్రతి విద్యార్థికి కీలకమని, భవిష్యత్తును నిర్ణయించే అంశంగా చెప్పవచ్చని ఆయన అన్నారు. ప్రతీ విద్యార్థి పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని అందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కొద్ది సేపు పర్యవేక్షణ బాధ్యతలను తీసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇంకా సరిగ్గా రెండు నెలల కాలం ఉందని, వారిపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు తెలివైన వారని, ప్రోత్సాహం అందించాలని ఆయన కోరారు.

**విశ్వనాథపురంలో ధాన్యపు కొనుగోళ్ల పరిశీలన**

జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథపురంలో ధాన్యపు కొనుగోళ్ళను పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ ఎకరానికి వచ్చిన దిగుబడి ఎకరానికి అయ్యే పెట్టుబడి గురించి ఆరా తీశారు. తుఫానులో జరిగే పంట నష్టాల గురించి రైతులను ప్రశ్నించగా గ్రామంలో పెద్దగా పంట నష్టాలు జరగలేదని తెలిపారు. ధాన్యం సంచులను తనిఖీ చేసి రైతులకు ఇవ్వాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. రైతులకు అందుబాటులో ఉండి ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. తేమ శాతం 17% లోపు ఉండేటట్టు రైతులకు అవగాహన కల్పించాలని, నాణ్యత ప్రమాణాలను జాగ్రత్తగా పరిశీలించి ధాన్యపు కొనుగోలను జరపాలని కొనుగోలు సిబ్బందిని ఆదేశించారు.

**అమ్మవలస అంగన్వాడి కేంద్రం తనిఖీ**

అమ్మవలస అంగన్వాడి కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్వాడీ నిర్వహణ తీరు, అంగన్వాడి పరిధిలో గర్భిణీలు, బాలింతలు, రక్తహీనత కలిగిన వారు తదితర వివరాలు పరిశీలించారు. పౌష్టికాహారం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ లక్ష్మీకాంత్, తహసిల్దార్ రాజశేఖర్, వ్యవసాయ అధికారి తిరుపతిరావు, రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన వంగలపూడి అనిత




**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** నక్కపల్లి మండలం నక్కపల్లిలో జరుగుతున్న అంగన్ వాడీల సమ్మెకు మద్దతు తెలుపుతూ, అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొని అనిత అంగన్వాడీలకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా అనిత గారు మాట్లాడుతూ అంగన్వాడీలకు గ్రాట్యూటి ఇవ్వాలని, గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంటర్ అద్దెలు, టిఏ బిల్లులు తక్షణం చెల్లించాలని, ఆయాల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచి, రాజకీయ జోక్యాన్ని నివారించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు, ప్రమోషన్లు కల్పించాలని, ఫేస్ రికగ్నైజేషన్ యాప్ రద్దు చేయాలని, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్న ఏ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాల తాళాలు పగులగొట్టే విధంగా ప్రవర్తించడం చాలా దారుణంగా ఉంది. నాణ్యమైన సరుకులు అందించడంలో విఫలమైందని ఆరోపించారు. చర్చల పేరుతో కాలయాపన తప్ప సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని, విధిలేని పరిస్థితుల్లో అంగన్వాడి కార్మికులు నిర్వహిక సమ్మెలోకి వెళ్లడం జరిగిందని తెలియజేశారు. గతంలో రూ.10,000లు పెంచిన ఘనత చంద్రబాబుదని తెలిపారు.

తెలంగాణలో అంగన్వాడీలకు 13,650/- చెల్లిస్తుంటే, అదనంగా చెల్లిస్తానన్న జగన్ ఆంధ్రప్రదేశ్‌లో 11500/- చెల్లిస్తూ, ఆయమ్మకు 7వేలు మాత్రమే చెల్లిస్తున్నారని విమర్శించారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తూ ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పథకాల నుండి జగన్ ప్రభుత్వం దూరం పెట్టిందని, జీతాలు చెల్లించేటప్పుడు మాత్రం మీకు ప్రభుత్వానికి సంబంధం లేదంటూ వ్యవహరిస్తుందని విమర్శించారు. 2024లో చంద్రబాబు సీఎం అయ్యిన తరువాత టీడీపీ అధికారంలోకి వచ్చాక అంగన్వాడీల సమస్యలు టీడీపీ పార్టీ దృష్టికి తీసుకెళ్తామని, సమస్యలు పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 4 మండలాల టిడిపి శ్రేణులు నాయకులు, కార్యకర్తలు పాల్గొని, సంఘీభావం తెలిపారు.

# గంగురేగువలస పిపిసిని తనిఖీ చేసిన పిఓ



**పార్వతీపురం/కొమరాడ, (విశాఖ సమాచారమ్):** మండలంలోని గంగురేగువలస ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్ శనివారం తనిఖీ చేశారు. మిల్లుల వద్ద లారీలను వెంటనే అన్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ధాన్యముతో లోడ్ వచ్చిన వెంటనే అన్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి అనుసంధానమై వాహనాలు జీపీఎస్ విధిగా కలిగి ఉండాలని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది రైతులకు ధాన్యం కొనుగోలు ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. తేమ శాతం, ధాన్యం సంచులు, రవాణా ఖర్చులు తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన అవసరమని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంకు వచ్చిన ధాన్యాన్ని తక్షణం అనుసంధానించిన మిల్లులకు తరలించాలని ఆమె ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కస్టోడియన్ అధికారులు విధిగా ఉండాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన ఒంపోలు, నాగులాపల్లి రైతులు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** యలమంచిలి నియోజకవర్గం ఒంపోలు, నాగులాపల్లి రైతులు శనివారం యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గంలో 80శాతం మంది రైతులు, కౌలురైతులు, రైతు కూలీలు వ్యవసాయం ఆధారపడ్డారని తెలిపారు. చెరుకు పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారు. చెరుకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి. అనకాపల్లి బైపాస్ నుండి అచ్యుతాపురం వరకు బి.టి రోడ్డు గుంతలు పడి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక బైపాస్ రోడ్డును విస్తరించి బిటి రోడ్డు నిర్మించాలి అని కోరారు. లోకేష్ స్పందిస్తూ జగన్మోహన్ రెడ్డి పాలన రైతుల మెడకు ఉరితాడుగా మారిందన్నారు. పాదయాత్ర సమయంలో మూతబడిన చెరుకు ఫ్యాక్టరీలన్నింటినీ తెరిపిస్తానని చెప్పిన జగన్ నేటికి ఒక్క ఫ్యాక్టరీని కూడా తెరిపించలేదు అని తమ గోడును వెళ్ళబోసుకున్నారు.

టిడిపి అధికారంలోకి వచ్చాక చెరుకు రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటా, మూతపడిన చెరుకు ఫ్యాక్టరీలు తెరిపించేందుకు గల అవకాశాలను పరిశీలించి సహకారం అందిస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు.

అనకాపల్లి బైపాస్ రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకుంటాం. గుంతలు పడిన రోడ్ల స్థానంలో కొత్తరోడ్లు నిర్మిస్తాం అని హామీ ఇచ్చారు. పాదయాత్రలో లోకేష్‌ను చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహిళలు పెద్ద సంఖ్యలో రోడ్లకు ఇరువైపులా బారులు తీరి లోకేష్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు పోటీపడ్డారు. పాదయాత్ర విజయవంతం కావాలని పలువురు ముత్తయిదువులు ఆశీర్వాదాలు అందజేశారు. లోకేష్‌తో కలిసి నడిచేందుకు యువత పోటీపడి పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాదయాత్రలో బెల్లం ముక్కలు అమ్ముతున్న మహిళా రైతులను కలిసి బెల్లం అమ్మకాలపై ఆరా తీశారు.

# జేబులో పేలిన ఫోన్.. భయంతో పరుగులు తీసిన స్థానికులు



గతంలో తరచూ మొబైల్ ఫోన్లు పేలిన ఘటనలు వెలుగులోకి వచ్చేవి. ఇటీవలి కాలంలో ఇలాంటి వార్తలు వినిపించడం లేదు. తయారీదారులు తీసుకుంటున్న భద్రతాపరమైన చర్యలే అందుకు కారణం కావొచ్చు. అయితే, తాజాగా గద్వాలలో ఫోన్ పేలిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో బాధితుడు ఎలాంటి గాయాలు కాకుండా తప్పించుకోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

గద్వాలలోని బీసీ కాలనీకి చెందిన జయరాముడు కూరగాయాలు కొనేందుకు మార్కెట్ వచ్చాడు. ఈ క్రమంలో జేబులో ఉన్న ఫోన్ పేలిపోయింది. ఫోన్ భాగాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఫోన్ పేలుడుతో భయపడిన స్థానికులు దూరంగా పరుగులు తీశారు. బాధితుడి ప్యాంటు కాలిపోయింది. జయరాముడు వెంటనే అప్రమత్తం కావడంతో ఎలాంటి గాయాలు లేకుండా తప్పించుకున్నాడు.

# రేషన్ పంపిణి వాహనం పై మోదీ చిత్రపటం అంటించిన బీజేవైఎం నాయకులు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** డిసెంబర్ 16: కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యాన్ని పంపిణి చేస్తున్న రేషన్ వాహనంపై శనివారం బీజేవైఎం నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటం అంటించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జోనల్ ఇన్‌చార్జి నెమలి విశ్వతేజ మాట్లాడుతూ కోవిడ్ సమయం నుంచీ ఉచితంగా బియ్యాన్ని పేద ప్రజలకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్నారని అన్నారు. ఈ పథకం కేంద్రానిది ఐతే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మోదీ చిత్రపటం లేకుండా కేవలం జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటం మాత్రమే రేషన్ వాహనంపై ముద్రించుకుందన్నారు, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుల పిలుపు మేరకు ఉచిత రేషన్ పంపిణీ చేస్తున్న అన్నీ వాహనాలపై మోదీ చిత్రపటం పెట్టాలని, రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లా కలెక్టర్‌లకు, అన్నీ మండలాల ఎం. ఆర్. ఓ లకు గత నెల వినతి పత్రం అందించామని పేర్కొన్నారు. కానీ అధికారులు, ప్రభుత్వం స్పందించనందున డిసెంబర్ 3వ తారీఖు నుంచీ రాష్ట్ర వ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో అన్నీ రేషన్ వాహనాలపై మోదీ చిత్రపటం అంటిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండ బాబు, బీజేవైఎం జిల్లా నాయకులు పి. బంగారు నాయుడు, పి. ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


17.12.23వ తేదీన మనం జరుపు కొనుచున్న పెన్షనర్స్, డే సంద్భంగా

ఎపి,అనకాపల్లి,విశాఖ జిల్లా మరియూ యలమంచిలి ట్రెజరీ పరిధిలోని

నా సహచర విశ్రాంత ఉద్యోగులు అందరకు హృదయపూర్వక

శుభాకాంక్షలు మరియు అభినందనలు.ఆరోజున75సం.పూర్తిచేసుకున్న

సన్మాన గ్రహీతలు అందరికి నా ప్రత్యేక సన్మాన అభినందనలు.

సంఘ అధ్యక్షులు

శ్రీ సోమేశ్వర రావు గారు.

కార్యదర్శి

శ్రీ సాంబమూర్తి గారు.

మరియు కార్య వర్గ సభ్యులు అందరికి నా నమస్కారములు ,అభినందనలు......

మీ నారాయణరావు (చాగంటి సత్యనారాయణ రావు).

విశ్రాంత ఉద్యోగి. రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్.

ఎలమంచిలి....ప్రస్తుతం .హైదరాబాద్.








VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676